మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

## జాలర్ల సమస్యలపై డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం



2లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 102 గురువారం 25 - 09 - 2025 పేజీలు: 8 వెల: 4





### ప్రధాని మోదీకి ఖలిస్థానీ

## ఉగ్రవాది బెదిరింపు

### జెండా ఎగరేయకుండా మోదీని అడ్డుకుంటే రూ.11 కోట్ల రివార్డు ఇస్తామని ప్రకటన

మన గళం, న్యూఢిల్లీ : స్వాతంత్ర్య దినోత్సవాన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతీయ జెండాను ఎగరేయకుండా అడ్డుకుంటే ఏకంగా రూ. 11 కోట్ల రివార్డు ఇస్తామంటూ బహిరంగంగా ప్రకటించిన ఖలిస్థానీ ఉగ్రవాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూన్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కేసు నమోదు చేసింది. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న పన్నూన్‌తో పాటు, అతను నడుపుతున్న 'సిఖ్స్ ఫర్ జస్టిస్' (ఎస్ఎఫ్జే) సంస్థను కూడా ఈ కేసులో చేర్చారు. ఆగస్టు 10న పాకిస్థాన్‌లోని లాహోర్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పన్నూన్ ఈ వివాదాస్పద ప్రకటన చేశాడు. అమెరికా నుంచి వీడియో లింక్ ద్వారా మాట్లాడుతూ భారత్‌పై తీవ్ర స్థాయిలో విషం కక్కాడు. పంజాబ్, ఢిల్లీ, హర్యానా,

2 లో..

### ఐక్యరాజ్యసమితి తన ప్రాధాన్యతను

## క్రమంగా కోల్పోతోంది



- ఐరాస సమావేశంలో భారత్‌పై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి భారత్, చైనాలే నిధులు ఇస్తున్నాయని ఆరోపణ

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన వ్యాఖ్యలతో ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి భారత్, చైనాలే ప్రధాన ఆర్థిక వనరులుగా ఉన్నాయని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఐక్యరాజ్యసమితి 80వ సర్వసభ్య సమావేశం వేదికగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు గంటకు పైగా సాగిన

2 లో..

### కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన

## టర్కీ అధ్యక్షుడు



మన గళం, న్యూఢిల్లీ : ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో టర్కీ అధ్యక్షుడు తయిప్ ఎర్డగోన్ తన ప్రసంగంలో కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. ఇటీవల భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని, అయితే ఆ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ జరగడం సంతోషకరంగా ఉందన్నట్లుగా ఆయన పేర్కొన్నారు. కౌంటర్ టెర్రరిజం అంశంలో భారత్, పాక్ దేశాల మధ్య సహకారం కీలకమైందన్నారు. కశ్మీర్ ప్రజల క్షేమం కోసం ఐక్యరాజ్యసమితి తీర్మానాల ప్రకారం కశ్మీర్ సమస్యను పరిష్కరించాలని, చర్చల ద్వారా ఆ పని జరగాలని ఎర్డగోన్ అభిప్రాయపడ్డారు. దక్షిణాసియాలో శాంతి,

2 లో..

## ట్రిపుల్ ఐటీ డీఎం కళాశాల అభివృద్ధికి సహకారం





- హెచ్.ఓ.డీ లతో సమావేశామైన ఎంపీ బస్తిపాటి నాగరాజు

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలులోని ట్రిపుల్ ఐటీ డీ.ఎం కళాశాలను మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. నగరంలోని జగన్నాదగట్టు పై ఉన్న ట్రిపుల్ ఐటీ కళాశాలలో అన్ని విభాగల అధిపతులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధి, సమస్యల పై చర్చించారు. అనంతరం కళాశాలను సందర్శించిన ఎంపీ, డ్రోన్ల ప్రయోగశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కళాశాలలోని సమస్యలను విద్యా శాఖ మంత్రి తో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తాన్నారు. ఇక ఓర్వకల్లు వద్ద ఏర్పాటయ్యే డ్రోన్ల తయారీ పరిశ్రమను ట్రిపుల్ ఐటీ కళాశాలలోని డ్రోన్ల ప్రయోగశాల కు అనుసంధానం చేసేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని ఎంపీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల రిజిస్ట్రార్ రాజ్ కుమార్ మంజివాల్, హెచ్.ఓ.డీ లు పాల్గొన్నారు.





### బెంగళూరులో ఘనంగా

## సుమన్ టీవీ లాంచ్

- రాజకీయనాయకులు, పారిశ్రామిక వేత్తలు, ఉద్యోగులు, అభిమానుల మధ్య వేడుకగా సాగిన కార్యక్రమం
- సుమన్ టీవీ అధినేత దూది సుమన్ తో కలిసి హాజరైన ఏపీ ఎడుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర
- నగరూరు రాఘవేంద్రకు అభినందనలు తెలిపిన దూది సుమన్, ఉద్యోగులు, రాజకీయ ప్రముఖులు



(మనగళం, న్యూస్ నెట్ వర్క్) : ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో ప్రజల అభిమానాన్ని చొరగొన్న సుమన్ టీవీ కర్ణాటక రాష్ట్రంలోనూ అడుగుపెట్టింది. ఈ మేం కు బుధవారం బెంగళూరులో సుమన్ టీవీ(కన్నడ) లాం ఛింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సుమన్ టీవీ అధినేత దూది సుమన్ తో కలిసి ఏపీ ఎడుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర హాజరయ్యారు. దూది సుమన్ కు.... ఏపీ ఎడుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. రాజకీయనాయకులు, పారిశ్రామిక వేత్తలు, ఉద్యోగులు, అభిమానుల మధ్య సుమన్ టీవీ లాంఛ్ వేడుకగా సాగింది. అనంతరం ఇటీవలే ఏపీ ఎడుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి పొందిన బీజేపీ నేత నగరూరు రాఘవేంద్రకు ఈ సందర్భంగా సుమన్ టీవీ అధినేత దూది సుమన్, ఉద్యోగులు, రాజకీయ నాయకులు, పారిశ్రామిక వేత్తలు అభినందనలు తెలిపారు.







# ప్రధాని మోదీకి ఖలిస్థానీ ఉగ్రవాది బెదిరింపు

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలను కలుపుకొని ఖలిస్థాన్ ఏర్పాటు చేస్తామంటూ ఓ మ్యాప్‌ను కూడా విడుదల చేశాడు. అతని ప్రసంగం భారత సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను దెబ్బతీసేలా, సిక్కులలో భారత వ్యతిరేక భావాలను రెచ్చగొట్టేలా ఉందని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

పన్నూన్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన భారత ప్రభుత్వం, ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను దేశంలోని అత్యున్నత దర్యాప్తు సంస్థ అయిన ఎన్ఐఏకు అప్పగించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు బీఎన్ఎస్ సెక్షన్ 61(2) (క్రిమినల్ కుట్ర), చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) కింద కేసు నమోదు చేశారు. ఈ నేరం తీవ్రత, దాని వెనుక ఉన్న జాతీయ, అంతర్జాతీయ సంబంధాలు, బృహత్తర కుట్రను ఛేదించాల్సిన అవసరం ఉన్నందున ఎన్ఐఏ దర్యాప్తు తప్పనిసరి అని హోం శాఖ తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అంతేకాకుండా, భారత్‌పై పోరాడేందుకు ఓ 'అమరవీరుల బృందాన్ని' ఏర్పాటు చేసినట్లు ఎస్ఎఫ్జే ప్రకటించిందని కూడా ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు.

# ఐక్యరాజ్యసమితి తన ప్రాధాన్యతను క్రమంగా కోల్పోతోంది



తన ప్రసంగంలో ట్రంప్ పలు అంతర్జాతీయ అంశాలను ప్రస్తావించారు. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేస్తూ, ఆ దేశ యుద్ధానికి భారత్, చైనాలు పరోక్షంగా నిధులు అందిస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రపంచ శాంతి కోసం ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, అనేక దేశాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి పనితీరుపై కూడా ట్రంప్ అసంతృప్తి వెళ్లగక్కారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు, ఘర్షణలను నివారించడంలో ఐరాస ఘోరంగా విఫలమైందని అన్నారు. ఈ పరిస్థితుల వల్ల ఐక్యరాజ్యసమితి తన ప్రాధాన్యతను క్రమంగా కోల్పోతోందన్న అభిప్రాయం బలపడుతోందని ఆయన వ్యాఖ్యానించారు.

# కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన టర్కీ అధ్యక్షుడు



స్థిరత్వం ఉండాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. గత ఏప్రిల్‌లో పాకిస్థాన్, భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని, దీని వల్ల తీవ్ర సంక్షోభ పరిస్థితులు తలెత్తాయని ఎర్డగోన్ అన్నారు. యూఎన్ జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ సందర్భంగా జరిగిన జనరల్ డిబేట్‌లో పాల్గొని మాట్లాడారు. ఇటీవల టర్కీ అధ్యక్షుడు పలుమార్లు కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ దేశాల ముందు ప్రస్తావించారు. గతంలో కూడా యూఎన్ జనరల్ అసెంబ్లీ సమావేశాల్లోనూ కశ్మీర్ అంశం గురించి ఆయన మాట్లాడారు. పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7వ తేదీన భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను భారతీయ రక్షణ దళాలు ధ్వంసం చేశాయి. మే 10వ తేదీ వరకు పాకిస్థాన్‌పై ఇండియా తీవ్రంగా అటాక్ చేసింది.

# రెడ్ బుక్ తరహాలో డిజిటల్ బుక్ లాంచ్ చేసిన వైఎస్ జగన్

మన గళం డెస్క్ : నారా లోకేశ్ రెడ్ బుక్ తరహాలోనే వైఎస్ జగన్ డిజిటల్ బుక్‌ను లాంఛ్ చేశారు. కూటమి పాలనలో ఇబ్బంది పడుతున్న వైసీపీ కార్యకర్తలు ఇందులో ఫిర్యాదు చేసేందుకు వైఎస్ జగన్ ఈ డిజిటల్ బుక్‌ను తీసుకొచ్చారు. ఈ మేరకు వెబ్‌సైట్‌ను లాంఛ్ చేశారు. వైసీపీ కార్యకర్తలతో తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో జగన్ ఈ డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించారు. వెబ్‌సైట్‌లో మొబైల్ నంబర్‌తో లాగిన అయ్యి.. ఎలాంటి అన్యాయం జరిగిన సరే ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ వెబ్‌సైట్‌తో పాటు ఐవీఆర్ఎస్ కాల్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. 040-49171718 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు చేసిన ప్రతి సంఘటనను శాశ్వత డిజిటల్ లైబ్రరీలో నమోదు చేసి భద్రపరుస్తారు. ఈ డిజిటల్ బుక్‌కు సంబంధించి ఒక క్యూఆర్ కోడ్‌ను కూడా వైఎస్ జగన్ లాంచ్ చేశారు. వెబ్‌సైట్‌లోకి వెళ్లి సమస్యలపై ఫిర్యాదు చేయలేని వాళ్లు.. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తమ సమస్యలకు సంబంధించిన వీడియో అప్‌లోడ్ చేయవచ్చు. ఇలా వచ్చిన ఫిర్యాదులు అన్నింటిపైనా అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా చర్యలు ఉంటాయని వైఎస్ జగన్ వివరించారని వైసీపీ నేతలు, కార్యకర్తలు తెలిపాయి. అన్యాయం చేసిన వారు ఎక్కడున్నా సరే తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టే చర్యలు ఉంటాయని జగన్ చెప్పారన్నారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అందుకు వైసీపీ సిద్ధంగా ఉందని నేతలు స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే.. కూటమి ప్రభుత్వ వేధింపులపై రెడ్‌బుక్ తరహాలో ఒక యాప్‌ను తీసుకొస్తామని గతంలో వైఎస్ జగన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. 'వైసీపీలో చురుగ్గా ఉండే నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు.

# శాసనమండలి నుంచి బొత్స సత్యనారాయణ వాకౌట్

**- శాసనమండలిలో అనధికార విగ్రహాలపై తీవ్ర చర్చ - వైఎస్ విగ్రహాలపై టీడీపీ సభ్యుల ఆరోపణలు**

మన గళం, అమరావతి : అనధికార విగ్రహాల ఏర్పాటు అంశం ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. ముఖ్యంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాల ప్రస్తావన రావడంతో అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఈ పరిణామాల మధ్య విపక్ష నేత బొత్స సత్యనారాయణ సభ నుంచి వాకౌట్ చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో టీడీపీ సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, పులివెందులలో ప్రజా నిధులతో వైఎస్ విగ్రహాలు ఏర్పాటు చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో వైఎస్ఆర్ విగ్రహాల కూడళ్ల అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని ఆయన విమర్శించారు. టీడీపీ సభ్యులు తిరుమలనాయుడు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూడా అనధికార విగ్రహాలను నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరారు. అయితే, టీడీపీ సభ్యుల వ్యాఖ్యలపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్ర అభ్యంతరం తెలిపారు. తమ నాయకుడు వైఎస్ఆర్‌ను కించపరిచేలా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. దీనికి నిరసనగా తాము సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించి, బయటకు వెళ్లిపోయారు. ఈ చర్చ అనంతరం, సభ్యులు అడిగిన ప్రశ్నలకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమాధానమిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో 2524 విగ్రహాలను అనధికారికంగా ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. వీటిలో జాతీయ రహదారులపై 38, రాష్ట్ర రహదారులపై 1671, రాష్ట్ర హైవేలపై 815 విగ్రహాలు ఉన్నాయని వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, 2013 ఫిబ్రవరి 18న జారీ చేసిన జీవో 18 ప్రకారం పబ్లిక్ రోడ్లు, కాలిబాటలపై



విగ్రహాలకు అనుమతి లేదని మంత్రి గుర్తుచేశారు. అయితే, ఈ నిబంధన హై మాస్ట్ లైట్లు, రోడ్ల సుందరీకరణ వంటి ప్రజా వినియోగ పనులకు వర్తించదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న విగ్రహాలను తొలగించాలని ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి సభకు తెలిపారు.

# జాలర్ల సమస్యలపై డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం

**- ఫార్మా కాలుష్యంపై ఉప్పాడ మత్స్యకారుల ఆందోళన**
**- రెండో రోజుకు చేరిన జాలర్ల నిరసన, రాస్తారోకో**
**- సమస్య పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు పవన్ ప్రకటన**



మన గళం, అమరావతి : కాకినాడ జిల్లా ఉప్పాడ ప్రాంతంలో మత్స్యకారులు చేపట్టిన ఆందోళనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఫార్మా కంపెనీల నుంచి వెలువడుతున్న రసాయన వ్యర్థాల వల్ల సముద్రం కలుషితమై తమ జీవనోపాధి దెబ్బతింటోందని ఆరోపిస్తూ జాలర్లు చేస్తున్న నిరసన రెండో రోజుకు చేరిన నేపథ్యంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమస్య పరిష్కారానికి కీలక చర్యలు చేపట్టారు. ఈ విషయంపై సమగ్ర అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలు సూచించేందుకు ఓ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. బుధవారం ఈ మేరకు పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల కారణంగా తాను నేరుగా రాలేకపోతున్నప్పటికీ, మత్స్యకారుల సమస్యల ను సోమవారం నుంచే జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నానని తెలిపారు. ఫార్మా పరిశ్రమల వల్ల జాలర్ల కుటుంబాలు పడుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, వారి ఆవేదనను తాను అర్థం చేసుకోగలనని అన్నారు. సమస్య పరిష్కారం కోసం కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, మత్స్య, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో పాటు మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిపి ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఈ కమిటీ కేవలం సమస్యల పరిష్కారానికే కాకుండా, తీరప్రాంత గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, జాలర్ల జీవనోపాధి మెరుగుపరచడం, నష్టపరిహారం అంచనా వంటి అంశాలపై కూడా దృష్టి సారిస్తుందని వివరించారు. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

కమిటీ నివేదిక కోసం ఎదురు చూడకుండా తక్షణమే చేపట్టాల్సిన చర్యలను ఇప్పటికే గుర్తించామని పవన్ కల్యాణ్ తెలిపారు. ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ వద్ద మరణించిన 18 మంది మత్స్యకారుల కుటుంబాలకు బీమా మొత్తాలు, దెబ్బతిన్న పడవలకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే, మచిలీపట్నం, అంతర్వేది వంటి ప్రాంతాల్లో మత్స్యకారులకు వేట అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేశారు.సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే తాను స్వయంగా ఉప్పాడ వచ్చి మత్స్యకారులతో కూర్చుని అన్ని విషయాలపై చర్చిస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు, బుధవారం కూడా ఉప్పాడలో వందలాది మంది మత్స్యకారులు తమ కుటుంబాలతో కలిసి ధర్నా కొనసాగించారు. ఉప్పాడ–కాకినాడ–పిఠాపురం రహదారిపై రాస్తారోకో నిర్వహించి తమ నిరసన తెలిపారు. ఒక్కో కుటుంబానికి రూ.1.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సాగిలి నిరసన స్థలాన్ని సందర్శించి, మత్స్యకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాటు చేయబోయే కమిటీలో మత్స్యకార ప్రతినిధులకు చోటు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి ఎందుకంత భయం..

**- వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడం వల్లే కోర్టును ఆశ్రయించాం - చంద్రబాబును నిలదీసిన పేర్ని నాని**

మన గళం, అమరావతి : వైఎస్ జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని మాజీ మంత్రి పేర్ని నాని డిమాండ్ చేశారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు ఎందుకంత భయమని ప్రశ్నించారు. వైఎస్ జగన్ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే సత్తా ఉంటే ప్రతిపక్ష హోదా ఇవ్వాలని సవాలు విసిరారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశానికి పేర్ని నాని హాజరయ్యారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడం వల్లే కోర్టును ఆశ్రయించామని తెలిపారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు చంద్రబాబు ఎందుకంత భయపడుతున్నారని ప్రశ్నించారు. జగన్ నిలదీస్తారని చంద్రబాబు భయపడుతున్నారని అన్నారు. జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ముంటే ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారుల. జగన్ సౌకర్యాలు అడగడం లేదని.. ప్రతిపక్ష హోదా మాత్రమే అడుగుతున్నారని తెలిపారు. వైసీపీ ఎమ్మెల్యేలను డిస్క్వాలిఫై చేస్తే చేయండి.. ప్రజలకు తప్ప జగన్ ఎవరికీ లొంగరని స్పష్టం చేశారు.



అసెంబ్లీకి రాకుంటే డిస్క్వాలిఫై చేస్తారా అని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు అసెంబ్లీకి వచ్చారా అని నిలదీశారు. అసెంబ్లీని ఏకపక్షంగా నడపాలని చూస్తున్నారని మండిపడ్డారు. కూటమి పాలన ఎలా ఉందో ప్రజలందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీదే గెలుపని స్పష్టం చేశారు. ఎన్నికలకు మేం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కాగా, నారా లోకేశ్ రెడ్ బుక్ తరహాలోనే వైఎస్ జగన్ డిజిటల్ బుక్‌ను లాంఛ్ చేశారు. కూటమి పాలనలో ఇబ్బంది పడుతున్న వైసీపీ కార్యకర్తలు ఇందులో ఫిర్యాదు చేసేందుకు వైఎస్ జగన్ ఈ డిజిటల్ బుక్‌ను తీసుకొచ్చారు. ఈ మేరకు వెబ్‌సైట్‌ను లాంఛ్ చేశారు. వైసీపీ కార్యకర్తలతో తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో జగన్ ఈ డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించారు. వెబ్‌సైట్‌లో మొబైల్ నంబర్‌తో లాగిన అయ్యి.. ఎలాంటి అన్యాయం జరిగిన సరే ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ వెబ్‌సైట్‌తో పాటు ఐవీఆర్ఎస్ కాల్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. 040-49171718 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు చేసిన ప్రతి సంఘటనను శాశ్వత డిజిటల్ లైబ్రరీలో నమోదు చేసి భద్రపరుస్తారు. ఈ డిజిటల్ బుక్‌కు సంబంధించి ఒక క్యూఆర్ కోడ్‌ను కూడా వైఎస్ జగన్ లాంచ్ చేశారు. వెబ్‌సైట్‌లోకి వెళ్లి సమస్యలపై ఫిర్యాదు చేయలేని వాళ్లు.. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తమ సమస్యలకు సంబంధించిన వీడియో అప్‌లోడ్ చేయవచ్చు.

# విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

మన గళం, అమరావతి : భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ బుధవారం విజయవాడ దుర్గమ్మను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి ఏపీలో పర్యటించారు. బుధవారం సాయంత్రం విజయవాడలోని కృష్ణానది పున్నమి ఘాట్ వద్ద నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనేందుకు విచ్చేసిన సందర్భంగా ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి, ఆలయ పాలక మండలి చైర్మన్ రాధాకృష్ణ , అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉపరాష్ట్రపతిని శాలువతో సన్మానించి అమ్మవారి ఫొటోను, తీర్థ ప్రసాదాలను అందజేశారు. దుర్గమ్మను దర్శించుకున్న ఆయన భక్తులతో కరచాలనం చేశారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలించ్చారు.

గురువారం
25 - 09 - 2025
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## నేడు 'డయల్ యువర్ కమిషనర్'



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగర పరిధిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు గురువారం 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుండి 10 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు ఫోన్ ద్వారా నేరుగా తెలియజేయవచ్చని సూచించారు. తాగునీటి సమస్యలు, వీధి దీపాల మరమ్మతులు, రహదారుల మరమ్మతులు, పారిశుధ్య సమస్యలు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. ఫోన్ నెంబర్ 08518%-%221847 కు కాల్ చేసి ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

## ఓలా ఉబర్, రాపిడో యాప్ లను రద్దు చేయాలి




మనగళం, కర్నూలు సిటీ : తక్కువ కమీషన్లతో రైడ్ ఇస్తామని ఆటో డ్రైవర్లను నమ్మించి సంస్థను అభివృద్ధి చేసుకొని ఇప్పుడు అదనపు కమిషన్ పేరుతో ఆటో డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రైవేటు యాప్ లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజిబాబు, న్యూ సిటీ అధ్యక్షులు నాగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సీఐటీయూ న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రైవేట్ యాప్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆ యూనియన్ అధ్యక్షులు ఎస్ హుస్సేన్ వలి అధ్యక్షతన ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవాణాణ రంగాన్ని నిర్వీర్యం చేస్తారని చేస్తారని సీఐటీయూ ఆనాడే చెప్పిందని, వీటిలో భాగంగానే ఆదాని అంబానీ లకు సంబంధించిన ఓలా, ఉబర్, రాపిడో పేరుతో రవాణా రంగంలోకి చొరపడ్డాయని విమర్శించారు. ఆటో డ్రైవర్ల బలహీనతను సొమ్ము చేసుకున్న కంపెనీలు ఇప్పుడు అమంతంగా ఇష్టం వచ్చినట్లు కమీషన్లు పెంచుతున్నాయని, వీటివలన ఆటో డ్రైవర్ల ఆదాయానికి గండిపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనాలైన టు వీలర్ల పై కూడా ప్రయాణికులను చేరవేస్తూ ఆటో డ్రైవర్లకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. గంటల తరబడి ఆటో స్టాండ్లలో ఆటోలు నిలుపుకొని ప్రయాణికుల కోసం వేచి ఉన్న డ్రైవర్లకు ఈ ద్విచక్ర వాహనాలు అడ్డంకిగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనాలైన టు వీలర్ పై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి బి. రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో డ్రైవర్లకు ఆదాయాం పూర్తిగా తగ్గిందన్నారు. అదేవిధంగా ప్రైవేట యాప్ ల ప్రభావం మరింత నష్టాన్ని తెస్తున్నాయన్నారు. కేరళ తరహాలో ఆటో డ్రైవర్లకు ఒక ప్రత్యేకమైన యాపు ను ప్రభుత్వం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నగర నాయకులు పెద్ద మాలిక్ బాషా, శంషీర్ బాషా, మల్లి, శ్రీను, రాజశేఖర్, సురేష్, శివ కృష్ణ, నాగేంద్ర, మౌలాలి, మహబూబ్ బాషా, అయ స్వామి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోండి

మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలు, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, అధ్యక్షులు జి. కబర్ధి, కర్నూలు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. లీలా వెంకట శేషాద్రి ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల నుండి చీఫ్ లీగల్ ఎయిడ్ డీఫెన్స్ కౌన్సిల్ పోస్ట్ కొరకు న్యాయ వాదులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. న్యాయవాది వృత్తిలో 10 సంవత్సరాల అనుభవం కలిగి సెషన్స్ కేసులు చేయగలిగిన న్యాయవాదులు ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పోస్ట్ యొక్క అప్లికేషన్ జిల్లా కోర్టు వెబ్సైట్ నందు అందు బాటులో ఉందన్నారు. ఈనెల 26వ తేదీ లోగా చెర్మన్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా కోర్ట్ కాంపౌండ్, కర్నూలు అడ్రస్ కు తమ దరఖాస్తులను పంపాలని తెలిపారు.

## రాష్ట్రస్థాయి పతకాలు సాధించాలి



మనగళం, కర్నూలు సిటీ : పల్నాడు జిల్లాలో ఈనెల 25 నుంచి 27 వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి సీనియర్ ఆట్యా పాట్యా పోటీలలో పతకాలు సాధించి విజేతలుగా తిరిగి రావాలని డాక్టర్ వాసిరెడ్డి ఆకాంక్షించారు. బుధవారం కర్నూల్ అవుట్డోర్ స్టేడియంలో కర్నూలు జిల్లా ఆట్యా పాట్యా సంఘం ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీషర్ట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి మాట్లాడుతూ ఆట్యా పాట్యా అత్యంత పురాతన క్రీడాని అన్నారు. క్రీడల్లో పాల్గొని వాటి ద్వారా వచ్చే ప్రశంసా పత్రాలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్ పొందుతారని గుర్తు చేశారు. రాష్ట్ర ఆట్యా పాట్యా పోటీలో చక్కటి ప్రతిభ తో అగ్రగామి గా నిలిచి జిల్లా కు పతకాలు తేవాలిని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఆట్యా పాట్యా సంఘం సీఈవో నాగరత్నమయ్య, జిల్లా స్కేటింగ్ సంఘం సీఈవో పి.సునీల్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులపై వేధింపులు ఆపాలి




మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరంలోని రోడ్డు కి ఇరువైపులా ఫూట్ పాట్లపై ట్రాఫిక్ కు అంతరాయం కాకుండా ప్రజలకు సరసమైన, అతి తక్కువ ధరలకు అందుబాటులో రెడీమేడ్ దుస్తులు ,బట్టలు బ్యాగులు, టోపీలు, బెల్టులు, కుట్టు మిషన్లు, తిను బండారాలు ,టిఫిన్లు వివిధ రకాల వస్తువులను అమ్ముతూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులపై కార్పొరేషన్ అధికారులు వేధింపులు ఆపాలని కోరుతూ బుధవారం అదనపు కమిషనర్ కు సీఐటీయూ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర అధ్యక్ష, కార్యదర్శులు డి అబ్దుల్ దేశాయ్, ఎం విజయ రామాంజనేయులు, నగర నాయకులు మహమూద్, కుమార్, సాల్మన్ రాజు, ఎస్ ఎం డి షరీఫ్ మాట్లాడారు. కర్నూలు నగరంలో ఎటువంటి పరిశ్రమలు లేకపోవడంతో ఉపాధి లేక ఫుట్ ఫాత్ లపై చిన్నచిన్న వ్యాపారులను అధికారులు ఇబ్బందులు పెట్టడం సమంజసం కాదన్నారు. నగర సుందరీకరణ, అమృత సిటీ అంటూ షాపులను, అంగళ్లను తొలగిస్తామని మున్సిపల్ హెచ్చరికలు జారీ చేయడం అన్యాయమన్నారు. చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపకుండా, షాపులు తొలగిస్తామంటే తాము ఒప్పుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో రోడ్డు సైడ్ చిన్న వ్యాపారస్తుల సంఘం నగర కార్యదర్శి శివ ప్రసాద్, సహాయ కార్యదర్శి జి నరసింహులు, ఇక్బాల్ ఇంతియాజ్, బాబు, శేషఫణి, నగర ఉపాధ్యక్షులు గోరభాయ్,హమీద్, మన్సూర్ హుస్సేన్, నాగరాజు శ్రీనివాసులు,శశ , షఫీ, రజనీకాంత్రెడ్డి పగిడలయ్య, హాజీ బాషా, ప్రభుదాస్ గఫార్ బాషా, ముక్తి యార్, గులాబ్, సాబేర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

– జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : రహదారుల్లో ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్లాక్ స్పాట్స్ గా గుర్తించిన ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగకుండా బ్యారికేడింగ్, రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ లాంటి ఏర్పాట్లను త్వరితగతిన చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి, నేషనల్ హై వే కర్నూలు,అనంతపురం, కడప ప్రాజెక్ట్ డైరెక్టర్లను ఆదేశించారు. అలాగే పోలీస్ శాఖ ప్రతిపాదించిన విధంగా ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, నేషనల్ హై వేస్ కు సంబంధించిన రోడ్లలో 84 అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డ్రైవర్ ల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగకుండా అవగాహన కల్పించాలని ఆర్టీసీ, రవాణా శాఖల అధికారులను ఆదేశించారు. ఎల్లమ్మ దేవాలయం దగ్గర జరుగుతున్న అప్రోచ్ రోడ్డు పనులను ఒక నెల లోపు పూర్తి చేయాల ఆదేశించారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్ హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటు కు సంబంధించిన ప్రతిపాదనలను అక్టోబర్ 10 వ తేదీ లోపు జనరల్ బాడీ సమావేశంలో ఆమోదం తీసుకుని ప్రభుత్వానికి పంపాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే ఉల్చాల, గాయత్రి ఎస్టేట్ జంక్షన్ అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఆదోని మంత్రాలయం, ఆలూరు తదితర ప్రాంతాల్లో ఉన్న ఆర్ అండ్ బి రోడ్లలో రాత్రి పూట ప్రమాదాలు జరుగకుండా వెలుతురు ఇచ్చే రోడ్ స్టడ్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. నగరంలో ఇన్స్టాల్ చేసిన సీసీ కెమెరాల నిర్వహణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే మరో 135 సీసీ కెమెరాలను త్వరితగతిన ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ మునిసిపల్ కమిషనర్ కు సూచించారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డీటీసీ శాంత కుమారి, నేషనల్ హై వే ప్రాజెక్ట్ డైరెక్టర్ లు, పంచాయతీ రాజ్, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనకు అనుమతులు మంజూరు చేయాలి

– జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : పరిశ్రమల స్థాపనకు వీలుగా ఆయా శాఖలు నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం మరిన్ని పరిశ్రమలను స్వాగతించాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి ద్వారా తలసరి ఆదాయం, జీడీపీ పెరుగుతుందన్నారు. అదే విధంగా ఉన్న పరిశ్రమలకు మనం శాఖా పరంగా అవసరమైన సహకారం అందించాలన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉండాలన్నది సీఎం చంద్రబాబు ఉద్దేశ్యమని తెలిపారు. ఆ దిశగా సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులకు గడువు లోపు అనుమతులను మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కు సంబంధించి 19, కర్మాగారాల విభాగానికి సంబంధించి 1, భూగర్భ జల శాఖ కు సంబంధించి 1, ఏపీఎస్పీడీసీఎల్ కి సంబంధించి 1, లీగల్ మెట్రాలజీ కి సంబంధించి 57 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటికి వేగవంతంగా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ కు నీటిని సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు షాపులలో బరువు యంత్రాలను తనిఖీ చేస్తున్నారా? లేదా? అని కలెక్టర్ లీగల్ మెట్రాలజీ అధికారిని ఆరా తీశారు? 15 రోజులో అన్నీ తనిఖీ చేయాలని, నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు.

పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం: పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 5 క్లెయిమ్ లకు రూ.35 లక్షల 92 వేల రూపాయలకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 5 క్లెయిమ్స్ కు సంబంధించిన 5 మంది ఎస్సీ లకు రూ. 35,92,201/- లు పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద ఆమోదం తెలపడం జరిగిందన్నారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం అశోక్ కుమార్, పరిశ్రమల శాఖ డీడీ జవహర్ బాబు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, ఐలా సెక్రెటరీ జగన్ మోహన్ రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్ లో 28న జాతీయ కవయత్రుల సమ్మేళనం



మనగళం, కర్నూలు సిటీ :కర్నూలులో ఈనెల 28వ తేదీన ఎనిమిదవ జాతీయ కవయిత్రుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గణేష్ సాహితీ సంస్థ అధినేత కొత్తూరు సత్యనారాయణ గుప్తా తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కర్నూలు కేంద్రంలో గణేష్ సాహితి సదన్ లో జాతీయ కవయత్రుల సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు . ఉత్సాహం ఉన్న కవయిత్రులు పాల్గొనవచ్చన్నారు. ఉత్సాహవంతులైన కవయిత్రులు 9440228999 వాట్సాప్ నెంబర్ లో ఈ నెల 26 వ తేదీ లోగా పేరు నమోదు చేసుకోవాలని కోరారు. 2018 నుండి క్రమం తప్పకుండా కర్నూల్ కేంద్రంలో జాతీయ కవయత్రుల సమ్మేళనం నిర్వహిస్తూ వస్తున్నామని, వివిధ రాష్ట్రాల నుండి కవయిత్రులు పాల్గొనడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ఏడాది సునీత విలియమ్స్ పేరిట ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం గణేష్ సాహితీ సదన్, గుత్తి పెట్రోల్ బంక్ రోడ్డు, మిస్టర్ ఇడ్లీ లైన్ ,ఆర్టీసీ కాలనీ కర్నూల్ లో నిర్వహిస్తున్నామని గుప్త వివరించారు.

# శుభ్రమైన సమాజమే శ్రేయస్కరం




మనగళం, కర్నూలు సిటీ : జిల్లా ప్రజలందరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ, "స్వచ్ఛతే సేవ %-% శుభ్రమైన సమాజమే శ్రేయస్కరం" అనే సందేశాన్ని ఆచరణలో పెట్టాలని నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్ కుమార్ కోరారు. బుధవారం స్వచ్ఛతా హి సేవ ఉద్యమం కార్యక్రమంలో భాగంగా నన్నూరు టోల్ ప్లాజా వద్ద నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్ కుమార్, టీం ఐఈటీం, రాయలసీమ ఎక్స్ప్రెస్ వే ప్రాజెక్టు హెడ్ మధన్ మోహన్, టీం పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్ కుమార్, రాయలసీమ ఎక్స్ప్రెస్ వే ప్రాజెక్టు హెడ్ మదన్ మోహన్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ ఉద్యమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, స్వచ్ఛతపై అవగాహన కల్పించడం లక్ష్యం అన్నారు. అనంతరం మొక్కలు నాటి ప్రజలతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు.

# స్పెషల్ ఎడ్యుకేషన్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 15-04-2025 విడుదల చేసిన జీవో నెంబర్ 13 ప్రకారం ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు 2,260 తక్షణమే సిలబస్ ప్రకటించి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్ ఎదుట డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. బిర్లా కాంపౌండ్ నుండి కలెక్టర్ రేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న, జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 86,000 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరాలు తరబడిన స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సు చదివి డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు స్పెషల్ ఎడ్యుకేషన్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి డైరెక్ట్ రిక్రూట్మెంట్ పద్ధతిలో భర్తీ చేయాలన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం జులై 15, 2025 లోపు స్పెషల్ ఎడ్యుకేషన్ డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని చెప్పిందని గుర్తు చేశారు. గత 20 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న స్పెషల్ ఎడ్యుకేషన్ బీఈడీ, డీఈడీ చేసిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున అభ్యర్థులకు వయోపరిమితి సడలింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి హుస్సేన్ బాషా, నాయకులు విక్రం, నిరుద్యోగులు లోకేష్, నారాయణ ,రమణమ్మ ,మధు, శీను తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలను అరికట్టాలి

**– గంజాయి సాగుపై నిఘా పెట్టాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**




మనగళం, కర్నూలు కలెక్టరేట్ ం ప్రజలు , విద్యార్థుల కు మత్తు పదార్థాల పై పూర్తి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని, పంట పొలాల్లో గంజాయి సాగు జరగకుండా చూడాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధ్యక్షతన నిర్వహించిన ఎన్కొర్డు సమావేశానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ... జిల్లాలోని ప్రజలు , పాఠశాలల కాలేజీ విద్యార్థులకు మత్తుపదార్థాలపై పూర్తి అవగాహనను కల్పించడం ద్వారా మత్తు పదార్థాల వినియోగం,రవాణా ను అరికట్టడం సాధ్యపడుతుందని తెలిపారు. రాయలసీమ యూనివర్సిటీ కి అనుబంధంగా ఉన్న డిగ్రీ కాలేజీలలో సోమవారంలోగా ఈగల్ టీమ్ ల ను ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలలో, జూనియర్ కాలేజీలలో ఈగల్ టీం లను ఇద్దరు ఉపాధ్యాయులు , ఇద్దరు బాలురు, ఇద్దరు బాలికలు చే ఏర్పాటు చేయాలన్నారు. బస్సులో ప్రయాణికుల రూపంలో వచ్చే పార్సెల్ లను జాగ్రత్తగా గమనించాలని, ఆర్టీసీ కొరియర్ సర్వీస్ లలోనూ రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. డిఎం అండ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో నడిచే డి అడిక్షన్ సెంటర్ కు టెస్టింగ్ కిట్లు, అవసమైన సౌకర్యాలు కల్పిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలియజేశారు. అనంతరం ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ... జిల్లాలో 250 పాఠశాలల్లో ఈగల్ టీంలు ఏర్పాటు చేయడమైనదని ఇంకా ఏర్పాటు చేయని వారు వెంటనే చేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం విద్యార్థులను సమావేశపరిచి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించవలసిందిగా పాఠశాల , జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజీలు, క్లస్టర్ యూనివర్సిటీ , రాయలసీమ యూనివర్సిటీ విద్యాసంస్థలకు సూచించారు. పెద్ద తుంబలం గ్రామం లో గంజాయి పంటను అంతర పంటగా సాగు చేస్తుండగా గుర్తించి 3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడమైనదని తెలిపారు. మత్తు పదార్థాలను రవాణాకు పాల్పడితే ఎన్ డి పి ఎస్ 47 చట్టం కింద చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ అధికారులకు తెలియజేశారు. ఈగల్ సెల్ కు చెందిన సుజన్ కుమార్ ఈ సందర్భంగా కేసుల వివరాలను, చేస్తున్న ఎన్ఫోర్స్మెంట్ యాక్టివిటీని , లోటు పాట్లు వివరించారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఈడి మైనారిటీస్ సబీహా పర్వీన్, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శాంతకుమారి, ఆర్టిసి ఏ ఓ సుధారాణి , ఏడి డిజేబుల్ ఫాతిమ సుల్తానా, అగ్రికల్చర్ జెడి వరలక్ష్మి, డిఎంహెచ్వో శాంతికళ ,ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ సుధీర్ బాబు , బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, డిసి లేబర్ వెంకటేశ్వర్లు,క్లస్టర్ యూనివర్సిటీ డీన్ అఖీరా బాను, ఆర్ ఐ ఓ లాలెప్ప, ఎన్ కార్డ్ ఇంచార్జ్ సుజన్ కుమార్, మెడికల్ కాలేజ్, వైద్య అధికారులు, డిగ్రీ కాలేజ్, జూనియర్ కాలేజ్ ల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# పోషకాహార కిట్లు అందజేత



మనగళం, కర్నూలు సిటీ : కోడుమూరు అసెంబ్లీ రూరల్ మండలం స్టాంటన్ పురం అంగన్ వాడీ కేంద్రంలో బుధవారం బీజేపీ నాయకుడు వేల్పుల గోపాల్ పోషకాహార కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ క్యాంపులను అక్క చెల్లెమ్మలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోడుమూరు రూరల్ మండల అధ్యక్షులు బెస్త ఈరన్న, అంగన్వాడీ టీచర్ మల్లుభారతి, హెల్పర్ మాణిక్యమ్మ, మహిళలు మహేశ్వరీ, రమణమ్మ, గాయత్రి, అరుణ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.


# పరిశ్రమల రాకతో జిల్లా అభివృద్ధి చెందబోతుంది



మనగళం, కర్నూలు సిటీ : కరువు, వలసలతో వెనుకబడిన కర్నూలు జిల్లా పరిశ్రమల రాక తో అభివృద్ధి చెందబోతుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన వస్త్రాలయ వస్త్రాల దుకాణాన్ని సినీ నటి నిధి అగర్వాల్, మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్ లతో కలిసి ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ లోని జొన్నగిరి వద్ద త్వరలోనే రూ.200 కోట్లతో బంగారు వెలికితీత పరిశ్రమ రాబోతుందని చెప్పారు. వీటి తో పాటు ఓర్వకల్లు వద్ద ఏర్పాటయ్యే డ్రోన్ల తయారీ పరిశ్రమ, సెమీకండక్టర్ పరిశ్రమలతో జిల్లా వాసులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

# స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్ భాగంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెగా క్యాంపు






మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమములో భాగంగా 24-09-2025 తేదీన కొడుమురు సామాజిక ఆరోగ్య కేంద్రము నందు మహిళలకు మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు ఈ మెగా మెడికల్ క్యాంపుకు వైద్యాధికారి డా. బి. నాగరాజు ఆధ్వర్యములో నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి కొడుమురు మరియు పరిసర ప్రాంత ప్రజలు హాజరయ్యారు ఈ క్యాంపు నందు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగిన మందులను అందజేశారు అలాగే రోగులందరికీ డాక్టర్ నాగరాజు రిపోర్టుల ప్రకారం ఎవరికి సంబంధించిన సూచనలను వారికి ఈ సందర్భంగా అందజేశారు కోడుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్ సందర్భంగా ఈరోజు మొత్తం హాస్పిటల్ నందు ఓ. పి. 266 మందిలో మహిళలు దాదాపు 185 మంది అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు డాక్టర్లు కూడా తగు సూచనలు జాగ్రత్తలను అందించారు ఈ మెగా క్యాంపు వైద్య శిబిరంలో రక్తదాన శిబిరం నిర్వహించారు 20 మందికి పైగా రక్తదానం ఇచ్చి ప్రాణదాతలుగా నిలిచారు రక్తదానం ఇచ్చిన వారందరినీ డాక్టర్ నాగరాజు అభినందించారు ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఇంటి కన్నం దొంగల అరెస్ట్

**– ఐదు తులాల బంగారు ఆభరణాలు రికవరీ**

మనగళం, కర్నూలు సిటీ: కర్నూలు నగరం కల్లూరు లోని తెలుగు వీధిలో నివాసం ఉంటున్న కారు డ్రైవర్ గురుస్వామి ఇంట్లో లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోనికి అక్రమంగా ప్రవేశించి బీరువాలో దాచుకున్న సుమారు 11 తులాల బంగారు ఆభరణాలు, రూ. 15వేలను ఫిబ్రవరి 19వ తేదీన దోచుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు, కర్నూలు సబ్ డివిజన్ డీఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నాలుగో పట్టణ ఇన్స్పెక్టర్ విక్రమ సింహ, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, కానిస్టేబుళ్లు ఎల్లా శివుడు, సుబ్బరాయుడు, హెడ్ కానిస్టేబుల్ షాకీర్ ప్రత్యేక బృందంగా ఏర్పడి గాలింపు చేపట్టారు. జైల్ల నుంచి రిలీజ్ అయినటువంటి నిందితుల వివరాలను సేకరించి సాంకేతిక పరిజ్ఞానంతో ఆరా తీస్తుండగా గుడివాడ కి చెందిన జగదీశ్ కదలికలు ఉన్నట్టుగా పోలీసులు గుర్తించారు. మంగళవారం జగదీశ్ తోపాటు అతనికి సంహరించిన వ్యక్తి కర్నూల్ వస్తున్నారన్న సమాచారంపై ఇద్దరినీ మిస్టర్ ఇడ్లీ హోటల్ వద్ద అదుపులోకి తీసుకుని విచారించారు. జగదీశ్ తోపాటు ఎద్దుల కృపానందంను అరెస్టు చేశారు. వీరి నుంచి ఐదు తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు.

# రూ.49,999కే ఓలా స్కూటర్లు

మన గళం ,న్యూఢిల్లీ, : ఓలా ఎలక్ట్రిక్ మంగళవారం ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి తెరతీసింది. ఇందులో భాగంగానే నవరాత్రుల సందర్భంగా ఓలా మూరత్ మహొత్సవ్ కింద ఎస్1 స్కూటర్లు, రోడ్‌స్టర్ ఎక్స్ మోటర్‌సైకిళ్ల ప్రారంభ ధరను రూ.49,999గానే నిర్ణయించింది. ఈ 9 రోజులపాటు ఈ ధరలు అందుబాటులో ఉంటాయి.

# 78 రోజుల బోనస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం..!

ఉద్యోగులకు భారతీయ రైల్వే తీపికబురు చెప్పింది. దీపావళి సందర్భంగా ఉద్యోగులకు 78 రోజుల ఉత్పత్తి ఆధారిత బోస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ మంగళవారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 10.91లక్షల మంది ఉద్యోగులకు రూ.1865.68 కోట్ల బోనస్ చెల్లించనున్నది. ఈ సందర్భంగా కేంబినెట్ బిహార్‌లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. తర్వలోనే బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రూ.2,192 కోట్లతో రైల్వే డబ్లింగ్‌కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. భక్తియార్‌పూర్-రాజ్‌గిర్-తిలయ్యా రైల్వేలైన్‌కు ఆమోదించింది. అలాగే, రూ.3,822.31 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఇదిలా ఉండగా.. గతేడాది దాదాపు 11 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు కేంద్రం బోనస్ ఇచ్చింది. మోదీ ప్రభుత్వం రైల్వే ఉద్యోగులకు రూ.2,029 కోట్ల బోనస్‌ను ఆమోదించింది.


మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

వైద్యులకు రోగులకు వారధులు

ఆరోగ్యంపై ప్రతి వారికీ శ్రద్ధ ఉండడం సహజం. ఆరోగ్యం కోసం ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ నానా పాట్లు పడుతుంటారు. చికిత్స కన్నా, నివారణే నయమని, ఇప్పుడిప్పుడే చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏ చిన్నపాటి రోగం వచ్చినా, వెంటనే మందులు తీసుకుంటున్నారు. ఆరోగ్య మెరుగుదలలో మందులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఇంతకూ మందులను ఎవరు మెరుగు పరుస్తారో, ఎవరు తయారు చేస్తారో తెలుసా? ఫార్మాసిస్టులు. వైద్య బృందంలో ఫార్మసిస్టుల ప్రాముఖ్యత ఎంతో ఉంది. చికిత్స, ఉత్పత్తులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా రోగులకు ఆరోగ్య సేవలను మెరుగు పరచడం ఔషధ నిపుణుల ప్రాథమిక లక్ష్యం. అందువల్ల, ఫార్మసిస్ట్ యొక్క ప్రాముఖ్యత, పాత్ర గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25 న ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని జరుపు కుంటారు. ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవంను సెప్టెంబర్ 25 న ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ (ఎఫ్ఐపి) ప్రకటించింది. ఈ సందర్భంగా ఫార్మాసిస్టులు మానవాళి ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు ఎలాంటి పాత్ర పోషిస్తారో, వైద్య ప్రపంచంలో ఫార్మాసిస్టుల పాత్ర ఏమిటో తెలుసు కోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. వాస్తవానికి ఫార్మాసిస్టు రెండో వైద్యుడిగా పరిగణించ బడతాడు. రోగులకు కావాల్సిన మందులను, ఏ రోగికి ఎంత మోతాదులో కావాలో నిర్ధారిస్తాడు. అంతేకాదు వాటి వల్ల ప్రయోజనాలు కలిగేలా చేస్తాడు. దుష్ప్రభావాలు కలగకుండా మార్గ నిర్దేశాలు చేస్తాడు. క్లినికల్ ఫలితాలను మెరుగు పరచడానికి మందులు వాటి వాడే పద్ధతిని, సురక్షితమైన వాడకాన్ని కూడా ప్రోత్సహిస్తాడు. ప్రపంచం లోని ప్రతి ఒక్క రోగికీ అందరికీ సురక్షితమైన మరియు సమర్థ వంతమైన మందులు అందించేందుకు అనుక్షణం ఫార్మా సిస్టులు కృషి సల్పుతారు. ఔషధాల వాడకాన్ని మెరుగు పరచి, రోగుల భద్రతను నిర్ధారించే మరియు పరిరక్షించేందుకు ఫార్మాసిస్టులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారు. ప్రజల ఆరోగ్య భద్రత రీత్యా మెడిసిన్స్ లోని లోపాలను తగ్గించేందుకు ఫార్మాసిస్టులు ఎక్కువగా కృషి చేస్తారు. ఫార్మాసిస్టులు వారి విస్తృత జ్ఞానం మరియు నైపుణ్యాన్ని ప్రజల ఆరోగ్యాల కోసం ఉపయోగిస్తారు. ఏ ఒక్క రోగిని హాని కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందనే విషయాన్ని అనుక్షణం గుర్తుంచుకుని, పని చేస్తారు. వారు తయారు చేసిన మెడిసిన్స్ నుండి ఉత్తమ ఫలితం వచ్చేలా చాలా కృషి చేస్తారు. చాలా మంది వారి పని, తాము సూచించిన మందులను అప్పగించడమే అనుకుంటారు. కానీ జ్ఞానం, అనుభవరం పరంగా వారు డాక్టర్ కంటే ఏ మాత్రం తక్కువ కాదు. ఫార్మాసిస్టులకు మెడిసిన్స్, వాటి దుష్ప్రభావాల గురించి సంపూర్ణ అవగాహన ఉంటుంది. ప్రధానంగా వైద్యుల వద్దకు వెళ్లలేని, వైద్యం చేయించు కోలేని నిరు పేదలకు, ఔషధాలను అందించడం లోనూ వారు ఎక్కువ బాధ్యత వహిస్తారు. ఫార్మాసిస్టును కూడా ఒకరకంగా వైద్యుడి లాగే తెల్లటి కోటు ధరించి, మందులు పంపిణీ చేసే ఆరోగ్య సంరక్షక నిపుణుడిలా భావించ వచ్చు. కాని ఔషధ పంపిణీకి మించి ఫార్మాసిస్టు పాత్ర విస్తరిస్తుందని మనం తెలుసుకోవాలి. రోగులకు హాని లేదా మరణానికి మరో ప్రధాన కారణం ఔషధ లోపం అని కొన్ని అధ్యయనాలు చెపుతున్నాయి. లోపం తరచుగా శాశ్వత అవయవ నష్టం, పక్షవాతం లేదా మరణానికి దారి తీస్తుంది. ఔషధ లోపం, వాటిని నివారించడంలో ఫార్మాసిస్టుల వల్ల కలిగే పరిణామాలను చూసిన ఈరోజును ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ 2009 ఇస్తాంబుల్ (టర్కీ)లో జరిగిన వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ ఫార్మసీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో గుర్తించింది. కానీ అంతకు ముందే 1912 సంవత్సరం లోనే సెప్టెంబర్ 25న ఫార్మాసిస్టు డే జరుపు కోవడానికి ఎంపిక చేయ బడింది. అప్పటి నుండి ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ ప్రారంభించ బడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ వ్యాప్తంగా కనీసం 2.6 మిలియన్ ఫార్మసిస్టులు ఇతర ఫార్మాస్యూటికల్ సిబ్బంది ఉన్నట్లు అంచనా వేసింది. ఆరోగ్య కరమైన జీవనానికి సలహా ఇవ్వడం, వ్యాధిని నివారించడానికి టీకాలు వేయడం మందులు సరిగ్గా తీసుకునేలా చూడడం, తద్వారా వ్యాధులను చక్కగా నయం చేయడం, జీవిత నాణ్యతను మెరుగు పరచడం, సురక్షితమైన మరియు సమర్థ వంతమైన మందులు మరియు వ్యాక్సిన్లను అభివృద్ధి చేయడం ద్వారా ఔషధ శాస్త్రవేత్తలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేస్తున్న సేవలు అమోఘం. ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవం అంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అందరూ ఫార్మాసిస్టుల సేవలను గుర్తించి, ఔషధ తయారీ నుండి, వలసిన వారికి పంపిణీ, మందులు వాడే విధానం వరకు, అసమాన, అమూల్య సేవలు అందిస్తున్న, వారి ప్రతిభావంత మైన పాత్రకు సముచిత గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలి. ప్రధానంగా ప్రస్తుత పరిస్థితులలో కరోనా వైరస్ యొక్క వ్యాప్తిని ఆపడానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఫార్మసిస్ట్‌లు అవిశ్రాంతంగా కృషి వెల కట్టలేనిది. ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం, పంపిణీ చేయడం, కుటుంబ సభ్యులకు దూరంగా, స్వార్థం మరిచి, మానవ సేవే పరమార్థంగా, ఈ క్లిష్ట సమయంలో ఫార్మసిస్టులు చేస్తున్న సేవలకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించి, కృతజ్ఞతలు ప్రకటించాల్సిన సమయం ఇది.

## చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకం రూ.36 వేలుగా ఇవ్వాలి : పిల్లలమర్రి నాగేశ్వరరావు





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో చేనేత యాత్ర సందర్భంగా చేనేత కార్మికులతో పాటు చేనేత రంగంలోని ఉపవృత్తులకూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం “నేతన్న భరోసా” పథకం ద్వారా సంవత్సరానికి రూ.36వేల ఆర్థిక సాయం అందించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.చేనేత సహకార సంఘాలు,సహకారేతర చేనేత రంగంలోని కార్మికుల ఉపాధికై ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన కృష్ణాజిల్లా పెడన పట్టణంలో ప్రారంభమైన చేనేత అధ్యయన యాత్ర గురువారం కర్నూలు జిల్లా కోడుమూరుకు చేరుకుంది చేనేత అధ్యయన యాత్రలో భాగంగా ముందుగా చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుగుడే మాధవస్వామి రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టిముక్కల బాలాజీ సిపిఐ మండల కార్యదర్శి రాజు తదితరులతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలకు బకాయిలను విడుదల చేసి కార్మికులను కాపాడాలన్నారు. చేనేత రిజర్వేషన్ యాక్ట్‌ను కఠినంగా అమలు చేయాలని, చేనేత కార్మికుల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం పట్టణంలోని కొండపేట బీసీ కాలనీ కొత్తపేట తదితర ప్రాంతాల్లో చేనేత కార్మికులను కలుసుకొని వారి సమస్యలపై వివరంగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాములు,మహిళా సంఘం నాయకురాలు సులోచనమ్మ, వెంకటేశ్వర్లు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు



## కోడుమూరు మండలంలోని ముడుమలకుర్తి గ్రామంలో పొలం పిలుస్తుంది




మన గళం కోడుమూరు: కోడుమూరు మండలంలోని ముడుమలకుర్తి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ

ప్రతి మరియు కంది పంట పొలాలలో గంజాయి మొక్కల పెంపకాన్ని చేయకూడదు అలా చేసిన ఎడల చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని రైతులందరినీ హెచ్చరించాడు మండలంలోని ప్రతి రైతు కూడా తమ పంటను పంట నమోదు చేయించుకోవాలి మైక్రో న్యూట్రియన్స్ సూక్ష్మ పోషకాలు వాడకాన్ని పెంచాలి నానో యూరియా మరియు నానో డి ఏ పి వాడకాన్ని పెంచి భూసారాన్ని పెంచాలి కాపాడాలి మరియు రైతు పెట్టుబడి తగ్గించుకోవాలి అధిక దిగుబడిన పొందాలి వేపక కషాయాలను మరియు వేప నూనెను వాడకాన్ని పెంచి రసాయనిక క్రిమిసంహారక మందులను తగ్గించాలి ప్రకృతి సేద్యాన్ని ప్రతి రైతు అలవాటు చేసుకోవాలి ఈ సందర్భంగా స్థానిక రైతులందరికీ వారు సూచనలు అందించారు ఈ సూచనలు అన్నిటిని తప్పక పాటిస్తామని రైతులందరూ వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు విఏఏ కొండయ్య మరియు ప్రదీప్ కుమార్ రెడ్డి పాటు స్థానిక రైతులు మనోహర్, గోపాల్, శంకరయ్య, నాగన్న, వేణుగోపాల్, మొదలగు వారు పాల్గొన్నారు

## దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు ఎంఈఓ వసంత బాయి



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి సూచనల మేరకు పట్టణం లో ఏ ప్రైవేటు పాఠశాల కూడా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ 1 వసంత బాయి, ఎంఈఓ 2 ఆజరయ్యా స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ప్రకటించిన దసరా పండుగ సెలవుల నిబంధనలను అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు తప్పనిసరిగా పాటించాలని వారు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 22 వ తేదీ నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు సెలవులు ఉంటాయని పాఠశాలలు ప్రత్యేక తరగతులు లేదా ఆన్లైన్ తరగతులు నిర్వహిస్తే ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు అదేవిధంగా సెలవు దినాలలో ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించినట్లయితే సంబంధిత పాఠశాలలపై చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని వారు సందర్భంగా తెలియజేశారు తెలిపారు.

## హెచ్-1బీ వీసా భయాలు.. మరో రోజు నష్టాల్లోనే సూచీలు

మన గళం : దేశీయ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ప్రారంభమయ్యాయి . హెచ్-1బీ వీసా ఆందోళనల ప్రభావంతో సూచీల్లో ప్రతికూల సెంటిమెంట్ కొనసాగుతూనే ఉంది.ఉదయం 9.31 గంటల సమయంలో సెన్సెక్స్ 344 పాయింట్లు నష్టపోయి 81,757 ట్రేడవుతుండగా.. నిఫ్టీ 106 పాయింట్లు కోల్పోయి 25,063 వద్ద కదలాడుతోంది. నిఫ్టీ సూచీలో ట్రెంట్, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ, ఆసియన్ పెయింట్స్, మారుతీ సుజుకీ షేర్లు లాభాల్లో ఉన్నాయి. టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, హీరో మోటోకార్ప్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ స్టాక్స్ నష్టాల్లో ఉన్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 7 పైసలు తగ్గి, 88.80 వద్ద జీవనకాల కనిష్ఠాన్ని నమోదు చేసింది. ఇది తాత్కాలికంగా తమకు మేలు చేస్తుందని ఎగుమతిదారులు పేర్కొంటున్నా, దేశ ఆర్థికవ్యవస్థకు మాత్రం ఆందోళనకరమే. నిన్న అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగియగా.. తాజాగా ఆసియా మార్కెట్లు మిశ్రమంగా కదలాడుతున్నాయి. రుసుమును లక్ష డాలర్లకు పెంచిన అమెరికా ప్రభుత్వం.. వీటికి సంబంధించి కొత్త నిబంధనలు తీసుకువచ్చే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వాటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ ఫీజు పెంపుతో కెరీర్‌లు గాడి తప్పుతాయని, కమ్యూనిటీలు అస్థిరపడతాయని ప్రవాస భారతీయ సంస్థలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి.

## స్టాక్ మార్కెట్‌లో నష్టాల పరంపర.. సెన్సెక్స్ 386 పాయింట్లు డౌన్..!

మన గళం దేశీయ బెంచ్ మార్క్ సూచీలు వరుస నష్టాల్లో కొనసాగుతున్నాయి. మంగళవారం సైతం సూచీలు పతనమయ్యాయి. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా అన్ని సూచీలు నష్టాల్లో ట్రేడయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,917.65 నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత మార్కెట్లు మరింత పతనయ్యాయి. మధ్యాహ్నం తర్వాత కోలుకున్నా.. చివరకు మళ్లీ దిగజారాయి. ఇంట్రాడేలో 81,607.84 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. 82,045.47 పాయింట్ల గరిష్టానికి చేరింది. చివరకు 386.47 పాయింట్లు తగ్గి 81,715.63 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 112.60 పాయింట్లు తగ్గి 25,056.90 వద్ద స్థిరపడింది. దాదాపు 1,535 షేర్లు లాభపడగా.. 2,445 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు 0.9శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.5శాతం తగ్గాయి.

## ప్రైవేట్ ట్రావెల్ బస్సుకు భారీ జరిమానా విధించిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్




మన గళండోన్ ఈరోజు బుధవారంఅమకాతాడు టోల్‌ప్లాజా వద్ద నిర్వహించిన తనిఖీలలో భాగంగా, 23-09-2025 తేదీ రాత్రి 12.30 గంటలకు బెంగళూరు %ఎఆ్ష్ట్రవతీవ% నుండి తెలంగాణ రాష్ట్రంలోని పాల్వంచకు వెళ్తున్న కల్పక ట్రావెల్స్ బస్సు (నంబర్ %ఖూ51ూజీ%1035) ను తనిఖీ చేయగా, రోడ్ టాక్స్ చెల్లించకుండా ప్రయాణిస్తున్నట్లు గుర్తించబడింది. దీనిపై రూ.3,73,000/- (మూడు లక్షల డెబ్బై మూడు వేల రూపాయలు) జరిమానా విధించబడింది. ఈ తనిఖీలలో డోన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్ తొ పాటు నంద్యాల అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర రావు పాల్గొన్నారు.

# భూమి కేటాయింపులకు ప్రతిపాదనలు పంపండి



- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

మనగళం, నంద్యాల: ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏపీఎస్ పీసీఎల్) సంస్థకు లీజ్ ప్రాతిపదికన భూముల కేటాయింపునకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే పంపించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులకు సూచించారు. బుధవారం విజయవాడలోని సీసీఎల్ఏ కార్యాలయం నుంచి సీసీఎల్ఏ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సంబంధిత జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో భూ కేటాయింపుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డీఆర్ఓ రామునాయక్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ నరసింహారావు తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సోలార్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం గతంలో భూమి కేటాయింపు ప్రతిపాదనను సమర్పించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో నంద్యాల జిల్లాలోని గడివేముల మండలం, గని గ్రామ పరిధిలో లభ్యమయ్యే ప్రభుత్వ భూమిని పరిశీలించామన్నారు. సుమారు 604.99 ఎకరాలను లీజ్ బేసిస్‌పై కేటాయించేందుకు ప్రతిపాదన సిద్ధం చేసి, వెంటనే సీసీఎల్ఏ కార్యాలయానికి పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే భూమి కేటాయింపులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా సర్వే నంబర్ల వారీగా హద్దులను స్పష్టంగా గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆక్రమణలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు.

# ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో జీఎస్టీ తగ్గింపులను పర్యవేక్షిస్తున్న కేంద్రం



మన గళం : జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి అన్ని రకాల నిత్యావసరాలు, వస్తువులు మొదలుకొని బైకులు, కార్ల వరకు ధరలు తగ్గాయి. అయితే, ఈ తగ్గింపు ప్రయోజనాలను ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు కస్టమర్లకు బదిలీ చేయడం లేదని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వాటిపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ధరల మార్పులకు సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుగుతోందని, వచ్చిన ఫిర్యాదులను తక్షణం స్పందించడం వీలవదు. సెప్టెంబర్ 30 నాటికి క్షేత్ర స్థాయిలో జీఎస్టీ పన్ను రేట్ల తగ్గింపు అమలు గురించి నివేదిక వస్తుందని వివరణ ఇచ్చింది. ఇటువంటి ఫిర్యాదులపై మొండిగా స్పందించకూడదని కోరుకుంటున్నామని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఫిర్యాదుల కోసం యాంటీ-ప్రాఫిటీరింగ్ మెకానిజం ప్రారంభించబడనప్పటికీ, ప్రభుత్వం ధరలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తోంది. చాలా కంపెనీలు స్వయంగా ముందుకు వచ్చి ధరలను తగ్గించాయని, పన్ను తగ్గింపు ప్రయోజనాలను అందజేస్తున్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ వివరణ ఇచ్చింది. కాగా, ఈ నెల ప్రారంభంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలోని కౌన్సిల్ జీఎస్టీ చట్టంలో శ్లాబుల సంఖ్యను రెండుకు తగ్గించింది. దీంతో ప్రస్తుతం అన్ని రకాల వస్తువులు, సేవలపై 5 శాతం, 18 శాతం పన్నులు అమలవుతాయి. లగ్జరీ, పొగాకు, ఆల్కాహాల్‌పై అత్యధికంగా 40 శాతం పన్ను విధించిన సంగతి తెలిసిందే.

# త్వరలో 350సీసీ సామర్థ్యంతో ట్రయంఫ్ బైకులు



మన గళం : ఇటీవల భారత ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా 350సీసీ బైకులపై పన్ను రేట్లను తగ్గించింది. ఇదే సమయంలో ఆపైన సీసీ సామర్థ్యం ఉన్న బైకులు లగ్జరీ విభాగం కింద 40 శాతం పన్ను విధించింది.దీంతో ప్రముఖ టూవీలర్ తయారీ కంపెనీలు ట్రయంఫ్, కేటీఎం అధిక పన్ను సమస్యను ఎదుర్కొంటున్నాయి. అయితే, ఈ బ్రాండ్ బైకులను భారత మార్కెట్లోకి అందిస్తున్న బజాజ్ పెంచిన పన్ను భారాన్ని తాము భరిస్తామని వెల్లడించింది. అయితే, భవిష్యత్తులో ఈ సమస్యను పరిష్కరించేందుకు బజాజ్ పెద్ద ప్రణాళికలు కలిగి ఉన్నట్టు సమాచారం. కొత్త జీఎస్టీ రేట్ల గురించి ప్రకటన వెలువడిన తర్వాత, బజాజ్ భారత మార్కెట్లో ట్రయంఫ్‌కు చెందిన 400 మోడళ్ల బైకుల 399సీసీ ఇంజిన్‌లో చిన్న వెర్షన్ తీసుకురావాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. జీఎస్టీ పన్నుల ఆధారంగా వీటిని 350సీసీ పరిధిలోకి వచ్చేలా రూపొందించే అవకాశం ఉంది. కొత్త ఇంజిన్ చిన్న బోర్‌తో పనిచేస్తుంది. 40 శాతానికి, 18 శాతానికి మధ్య వ్యత్యాసం అధికంగా ఉండటంతో 350సీసీ కేటగిరీకి సరిపోయేలా కొత్త స్కేల్డ్-డౌన్ ఇంజిన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం 399సీసీ బైకు 40హెచ్‌పీ, 37.5 టార్క్‌తో పనిచేస్తుండగా, కొత్తగా రూపొందించే బైకులో పవర్‌ను 3-5 హెచ్‌పీ తగ్గించవచ్చు. అయితే, టీ4 మోడల్ బైక్ ఇప్పటికే 31హెచ్‌పీ, 36 టార్క్‌తో ఉంది. కాబట్టి ఈ బైక్ ఇంజిన్ సమార్థ్యాన్ని ఎంత మేరకు తగ్గిస్తారనేది ఆసక్తికరం. అధిక పన్నుల సవాళ్లను అధిగమించేందుకు, ఇప్పటికే ఈ కేటగిరీలో అధిక మార్కెట్ వాటా ఉన్న రాయల్ ఎన్‌ఫీల్డ్‌తో పోటీకి కూడా అవకాశం ఉండటంతో బజాజ్ ఆ దిశగా మార్పులు చేయనుంది. ట్రయంఫ్‌తో పాటు కేటీఎం బైకుల్లోనూ ఇదే తరహా మార్పులకు బజాజ్ సిద్ధమవుతోంది.

# ఒకే రోజు భారీగా పెరిగిన పసిడి ధర..!




మన గళం : ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు, ప్రపంచ సంకేతాల మధ్య బంగారం, వెండి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం ధర మంగళవారం ఒకే రోజు రూ.2,700 పెరిగి తులానికి రూ.1,18,900 చేరి సరికొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. మరో వైపు యూఎస్ హెచ్1బీ వీసా ఫీజు పెరుగుదల కారణంగా రూపాయి కొత్త కనిష్ఠానికి చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర సైతం రూ.2,650 పెరిగి 10 గ్రాములకు రూ.1,18,300 జీవితకాల గరిష్టానికి చేరుకుంది. అదే సమయంలో వెండి సైతం భారీగా పెరిగింది. రూ.3,220 పెరిగి కిలోకు రూ.1,39,600 చేరి ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తూ రూపాయి పతనం కావడంతో బంగారం, వెండి ధరలు పెరిగాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. డాలర్‌తో పోలిస్తే మంగళవారం రూపాయి 47 పైసలు తగ్గి 88.75 వద్ద కనిష్టానికి చేరుకుంది. హెచ్1బీ వీసాల ఫీజులు భారీగా పెరగడంతో విదేశీ మూలధనం ఉపసంహరించుకుంటున్నారని.. ఇది భారత ఐటీ సేవల ఎగుమతులకు పెద్ద దెబ్బగా నిపుణులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా.. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో అక్టోబర్‌లో డెలివరీ కోసం గోల్డ్ ఫ్యూచర్స్ రూ.520 పెరిగి 10 గ్రాములకు రూ.1,12,750 వద్ద ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి పెరిగింది. అదే సమయంలో డిసెంబర్ కాంట్రాక్ట్ రూ.530 పెరిగి 10 గ్రాములకు రూ.1,13,750కి చేరుకుంది. ఇది సరికొత్త రికార్డు ధర. ఇక వెండి ధరలు సైతం పెరుగుతూ సరికొత్త జీవనకాల గరిష్ఠానికి పెరిగాయి. డిసెంబర్ డెలివరీ కోసం వెండి ఫ్యూచర్స్ రూ.461 పెరిగి కిలోకు రూ.1,34,016 పెరిగి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. వచ్చే ఏడాది మార్చిలో డెలివరీ చేయాల్సిన వెండి ఫ్యూచర్స్ వీజశలో రూ.508 పెరిగి కిలోకు రూ.1,35,397 వద్ద ఆల్ టైమ్ హైకి చేరుకున్నాయి. బులియన్ మార్కెట్‌లో ర్యాలీకి అనేక కారణాలున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత ఒకటి. రాబోయే రోజుల్లో మరింత కోత విధించే అవకాశం ఉందని అంచనాలున్నాయి. అదే సమయంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు సైతం ఓ కారణం కాగా.. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు సైతం పెద్ద ఎత్తున బంగారం కొంటుండడం కూడా కారణం. బంగారం, వెండి ధరలు తగ్గే సంకేతాలు కనిపించడం లేదని.. బంగారం, వెండి ధరలు కొత్త రికార్డులను చేరుకున్నాయని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ కమోడిటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి తెలిపారు. ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లలో 25 బేసిస్ పాయింట్ కోత విధించడం.. ఈ సంవత్సరం చివరినాటికి మరింత కోతలు విధించే అవకాశం ఉందన్న అంచనాలు సెంటిమెంట్‌ను బలపరిచాయని కలాంత్రి పేర్కొన్నారు. ప్రపంచ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ఔన్సుకు ఒకశాతం కంటే ఎక్కువ పెరిగి 3,791.10 డాలర్ల వద్ద రికార్డు స్థాయికి చేరుకుంది. స్పాట్ వెండి ఔన్సుకు 0.57 శాతం పెరిగి 44.32 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది. హైదరాబాద్‌లో ధరల విషయానికి వస్తే 24 క్యారెట్ల పసిడి రూ.1,15,690 ఉండగా.. 22 క్యారెట్ల పుత్తడి రూ.1,06,050 ధర పలుకుతున్నది. ఇక వెండి రూ.1.50లక్షల వద్ద కొనసాగుతున్నది.

# 7,000 ఎంఏహెచ్ బ్యాటరీతో ఒప్పో ఏ6 ప్రో విడుదల




మన గళం : స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఒప్పో మార్కెట్లో తన కొత్త ఏ6 సిరీస్‌లో ఏ6 ప్రో మోడల్‌ను విడుదల చేసింది. ప్రస్తుతానికి ఈ ఫోన్‌ను వియత్నాం మార్కెట్లో మాత్రమే అందుబాటులోకి తెచ్చిన ఒప్పో, త్వరలో భారత మార్కెట్లోనూ విడుదల చేయనుంది. మునుపటి ఏ6 సిరీస్ స్మార్ట్‌ఫోన్ల తరహాలోనే 80 వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, రివర్స్ వైర్డ్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 7,000 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఈ ఫోన్ ధర 8జీబీ+256జీబీ ర్యామ్ రూ. 27,900గా నిర్ణయించింది. కోరల్ పింక్, లూనార్ టైటానియం, రోజ్‌వుడ్ రెడ్, స్టెల్లార్ బ్లూ రంగుల్లో లభిస్తుంది. దుమ్ము, నీటి నుంచి రక్షణకు ఐపీ69 రేటింగ్, వెనుక కెమెరా 50ఎంపీ, సెల్ఫీ కెమెరా 16 ఎంపీ కలిగి ఉంది. ఈ ఫోన్ 6.57 అంగుళాల హెచ్‌డీ+ అమోల్డ్ డిస్‌ప్లే, 120హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 240 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్ వంటి ఫీచర్లతో వస్తుంది. 4జీ, వైఫై, బ్లూటూత్ 5.4 జీపీఎస్ కనెక్టివిటీ ఆప్షన్లతో మీడియాటెక్ హీలియో జీ100 చిప్‌తో పనిచేసే ఈ స్మార్ట్‌ఫోన్ ఆండ్రాయిడ్ 15 ఆధారిత కలర్స్ ఓఎస్ 15పై పని చేస్తుంది. సూపర్‌కూల్ వీసీ సిస్టమ్ ఉండటం వల్ల ఈ ఫోన్ ఏఐ గేమ్ బూస్ 2.0కి కూడా సపోర్ట్ చేస్తుంది. దీనివల్ల రియల్‌టైమ్‌లో ప్లేయింగ్ స్టైల్‌కు అనుగుణంగా మెరుగైన గ్రాఫిక్స్, వేగంగా రెస్పాండ్ అవడం వల్ల మంచి గేమింగ్ అనుభూతిని ఇస్తుందని కంపెనీ వెల్లడించింది.

# దిగుమతులను తగ్గించి, ఎగుమతులను పెంచాలి



మన గళం : ఎగుమతులను పెంచి, దిగుమతులను తగ్గించుకోవడం జాతీయవాదానికి అత్యంత ముఖ్యమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. మంగళవారం ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. జ్ఞానం, పరిశోధనలో ముందుకు సాగే ఏ దేశమైనా 'విశ్వగురు'గా నిలుస్తుంది. విద్య, ఆవిష్కరణలను దేశ అభివృద్ధితో అనుసంధానించాల్సిన అవసరం ఉందన్నారు. భారత్‌ను విశ్వగురువుగా మార్చడానికి అతి ముఖ్యమైనది విజ్ఞానం. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ప్రతి దేశం జ్ఞానం, పరిశోధన కారణంగానే ఎదుగుతున్నాయి.రక్షణ, వ్యవసాయం, సమాచార సాంకేతిక రంగాలలో అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. గతంలో సైనికులు, ట్యాంకులతో యుద్ధాలు జరిగేవని, ఇప్పుడు డ్రోన్లు, క్షిపణులను ఉపయోగిస్తున్నారని చెప్పారు. ఇది ప్రపంచ డైనమిక్స్‌లో జ్ఞానం ఆధారిత వ్యూహాల వైపు మార్పును సూచిస్తుందని అన్నారు. మనం ఇప్పటికే ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారాం. ప్రపంచంలో మూడవ అతిపెద్దదిగా మార్చాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యాన్ని సాధించాలంటే విజ్ఞానం, పరిశోధనలపై దృష్టి సారించాలి. వాటిని అభివృద్ధి చేస్తూనే, అందరి జీవితాలకు అన్వయించేలా విద్యనందించాలి. యువత భవిష్యత్తు దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉంది. మనం దిగుమతి చేసుకునే వస్తువులు... వాటిపై పరిశోధనలు నిర్వహించడం, దిగుమతులను తగ్గించడం, ఎగుమతులను పెంచాలని గడ్కరీ పేర్కొన్నారు.

# సీఆర్‌పీఎఫ్‌కు సీఎస్ఆర్-338 రైఫిళ్లు

మన గళం : హైదరాబాద్ కేంద్రంగా అధునాతన చిన్న ఆయుధాలను తయారు చేస్తున్న మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) గ్రూపు సంస్థ 'ఐకామ్' కేంద్ర రిజర్వు పోలీస్ బలగాల (సీఆర్‌పీఎఫ్)కు 200 సీఎస్ఆర్-338 స్నైపర్ రైఫిల్స్‌ను సరఫరా చేయనున్నది. ఈ ఏడాది చివరినాటికి ఈ ఆయుధాలను సరఫరా చేసేందుకు సీఆర్‌పీఎఫ్‌తో ఐకామ్-కారకాల్ ఒప్పందం చేసుకున్నది. సైనిక దళాలకు, భద్రతా సిబ్బందికి అవసరమయ్యే చిన్నపాటి ఆయుధాలను తయారు చేసే సాంకేతికతను పొందేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కి చెందిన ఎడ్జ్ గ్రూప్ సంస్థ కారకాల్ ఇంటర్నేషనల్‌తో 'ఐకామ్' ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ సందర్భంగా 'కారకాల్' సీఈవో హమాద్ అలామెరి మాట్లాడుతూ.. చిన్న ఆయుధాల సాంకేతిక పరిజ్ఞానం బదిలీలో ఇది చారిత్రాత్మక ఘట్టమని చెప్పారు. సీఆర్‌పీఎఫ్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం తమ సంస్థకు ఎంతో గర్వకారణమని 'ఐకామ్' డైరెక్టర్ సుమంత్ పాతూరు తెలిపారు. భారత్-యూఏఈ రక్షణ భాగస్వామ్యంలో భాగంగా కారకాల్‌తో కలిసి ఆధునిక చిన్న ఆయుధాలను తయారు చేసేందుకు 'ఐకామ్' ఈ ఏడాది ఏప్రిల్‌లో హైదరాబాద్‌లో కేంద్రాన్ని ప్రారంభించింది.

గురువారం
25 - 09 - 2025


మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



# సుజిత్ నమ్మకం ఖరీదు వందల కోట్లు

మన గళం, సినిమా : దశాబ్దంపైగానే అనుభవమున్నా ఇప్పటిదాకా కేవలం మూడు సినిమాలతో క్రేజ్ సంపాదించడం ఒక్క దర్శకుడు సుజిత్ కు మాత్రమే దక్కిన అదృష్టం. రన్ రాజా రన్ ఎంత సూపర్ హిట్ అయినా అదేమీ ప్యాన్ ఇండియా స్థాయిలో రీచ్ కాలేదు. అయినా సరే యువి క్రియేషన్స్, ప్రభాస్ జంటగా తనను నమ్మి సాహో అవకాశాన్ని ఇచ్చాయి. టెక్నికల్ గా ఋజువు చేసుకున్నా కమర్షియల్ గా దాని ఫలితం నిరాశ పరిచిన మాట వాస్తవం. ఆ తర్వాత ఏళ్ళ తరబడి ఎదురు చూపులకు దక్కిన వరంగా పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నల్ దొరికింది. చిరంజీవి గాడ్ ఫాదర్ ఆఫర్ వచ్చినా సుజిత్ వద్దనుకోవడానికి కారణం అది రీమేక్ కావడమే. ఇప్పుడు సుజిత్ జీవితంలోనే అతి ముఖ్యమైన దశ వచ్చింది. తన ట్రాక్ రికార్డుతో సంబంధం లేకుండా ఓజి మీద విపరీతమైన హైప్ వచ్చింది. దీనికి కారణం కేవలం పవన్ కళ్యాణ్ అని చెప్పలేం. ఎందుకంటే ఇంత హైప్ హరిహర వీరమల్లు, బ్రో, భీమ్లా నాయక్, వకీల్ సాబ్ కు రాలేదు. కానీ ఓజికి మాత్రమే ఎందుకు కనిపిస్తోందంటే సుజిత్ ఓజి అనే పేరుని బ్రాండ్ గా మార్చి దాని మీద సృష్టించిన నమ్మకం. గతంలో పవన్ పంజాలో గ్యాంగ్ స్టర్ గా నటించినప్పటికీ అంతకు మించిన ఇంటెన్స్ డ్రామా ఓజిలో చూపించబోతున్నాననే హామీ అనౌన్స్ మెంట్ పోస్టర్ నుంచి ఇస్తూనే వచ్చాడు. ఇక టీజర్ ఒక మినీ సునామిలాగా దూసుకుపోయింది. ఇక చివరి ఘట్టంలో అడుగుపెట్టబోతున్న సమయంలో అంచనాలు ఆకాశాన్ని దాటుతున్నాయి. సుజిత్ కు రాజమౌళి, త్రివిక్రమ్, సుకుమార్ లాగా వందల కోట్ల లాభాలు తెచ్చిపెట్టిన సినిమాలు లేవు. కేవలం ఒక హిట్టు ఒక ఫ్లాపు ఉన్నాయి.

# 'సొగసు చూడతరమా..'



మన గళం, సినిమా : సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'తెలుసు కదా'. ఈ సినిమా నుంచి ఇటీవల విడుదలైన ఫస్ట్ సింగిల్ 'మల్లికా గంధ' చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇది సిద్దూ, రాశీ ఖన్నా అలరించిన క్లాసిక్ లవ్ నెంబర్. కాగా, సిద్ధు, శ్రీనిధి శెట్టి నటించిన సెకండ్ సింగిల్ 'సొగసు చూడతరమా..'ను హీరోయిన్ నయనతార మంగళవారం లాంచ్ చేశారు. స్టైలిస్ట్ నీరజ కోన ఈ చిత్రంతో డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రానికి తమన్ సంగీతం అందించారు. సాయంత్రం ముగిసే సమయానికి సిద్ధూ బయలుదేరడానికి సిద్ధమవు తుండగా, శ్రీనిధి తన వాచ్ సమయాన్ని రీసెట్ చేస్తుంది, ఆమె ఇంకా వీడ్కోలు చెప్పడానికి సిద్ధంగా లేదని చూపించే సైన్ ఇది. ఈ ట్రాక్‌తో తమన్ మరో అద్భుతమైన కంపోజిషన్ అందించాడు. బాస్‌లైన్, డ్రమ్‌బీట్, ట్రంపెట్ పాటకు రెట్రో వైబ్‌ను ఇచ్చింది. కార్తీక్ వోకల్స్ పాటకు డెప్త్, ఎమోషన్‌ని యాడ్ చేసింది. కృష్ణ కాంత్ రాసిన లిరిక్స్ అమ్మాయి పట్ల సిద్ధు ఎమోషన్స్‌ని అందంగా ప్రజెంట్ చేస్తోంది. విజువల్స్ సాంగ్‌కు మరింత బ్యూటీని యాడ్ చేశాయి. సిద్ధు, శ్రీనిధి మధ్య కెమిస్ట్రీ అదిరిపోయింది. సిద్ధు స్టైలిష్ డ్యాన్స్ మూవ్స్ ఆకట్టుకుంటున్నాయి. వైరల్ ట్యూన్, అద్భుతమైన విజువల్స్‌తో ఈ పాట నేరుగా మ్యూజిక్ చార్ట్‌లలో టాప్‌లోకి వెళ్ళింది. ఇటీవల విడుదలైన టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ కావడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి.

# 7 వేలకు పైగా థియేటర్లలో రిలీజ్



మన గళం, సినిమా : చాప్టర్ 1: సినిమా చిత్రీకరణ సమయంలో నేను నాలుగు సార్లు చనిపోయేవాడిని. ఆ దేవుడి ఆశీస్సులు ఉండటం వల్లే బతికాను. ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరూ ప్రాణం పెట్టి పని చేశారు. తమ సొంత సినిమాలా భావించారు. అందుకే సినిమా అద్భుతంగా వచ్చింది' అని 'కాంతార: చాప్టర్ 1' ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో హీరో రిషబ్ శెట్టి అన్నారు. 'కాంతార' సినిమాకి ప్రీక్వెల్‌గా రాబోతున్న 'కాంతార: చాప్టర్ 1' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్ర ట్రైలర్‌ని తెలుగులో హీరో ప్రభాస్ లాంచ్ చేశారు. అలాగే ఇతర భాషల్లో ఆయా భాషల్లో స్టార్ హీరోలైన హృతిక్ రోషన్, పృథ్వీ రాజ్ సుకుమారన్, శివ కార్తికేయన్ లాంచ్ చేశారు. విజువల్ వండర్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తూ ప్రేక్షకులను కాంతారా ప్రపంచంలోకి ట్రైలర్ తీసుకెళ్ళి, అనేక రికార్డులు సృష్టిస్తోంది. 24 గంటల వ్యవధిలో ఈ ట్రైలర్ అన్ని భాషల్లో కలిపి 107 మిలియన్ డిజిటల్ వ్యూస్‌తో పాటు 3.4 మిలియన్ లైక్స్ సాధించి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో రిషబ్ శెట్టి సరసన యువరాణి పాత్రలో రుక్మిణి వసంత్ కనిపించనుంది. గుల్షన్ దేవయ్య కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాను దర్శకుడిగా రిషబ్ శెట్టి ఒక దృశ్య కావ్యంలా తీర్చిదిద్దుతున్నారు. దసరా కానుకగా ఈ చిత్రం అక్టోబర్ 2న కన్నడతో పాటు హిందీ, తెలుగు, మలయాళం, తమిళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 7 వేలకు పైగా స్క్రీన్స్‌లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో కర్ణాటక పోస్టల్ సర్కిల్ భాగస్వామ్యంతో 'కాంతార'థీమ్‌తో చిత్ర బృందం స్పెషల్ కవర్‌ను తీసుకొచ్చింది. 'స్పిరిట్ ఆఫ్ కర్ణాటకలో భాగంగా భూతకోల నేపథ్యంలో రెండు పోస్టల్ కార్డులను అందుబాటులోకి తెచ్చాం. ఇది ఆధ్యాత్మికతను, జానపదాన్ని, సంస్కృతిని ఏకం చేస్తుంది. హొంబలే ఫిల్మ్స్ సహకారంతో కర్ణాటక పోస్ట్ సర్కిల్ ఈ కార్డులను విడుదల చేసింది. 'కాంతార' ద్వారా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచ ప్రేక్షకులకు తెలియజేస్తుంది. ఈ కథలన్నీ రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తాయి' అని ఇండియా పోస్ట్ తెలిపింది.

# నా పాత్ర పవర్‌ఫుల్‌గా ఉంటుంది



మన గళం, సినిమా : పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సుజిత్ దర్శకత్వంలో వస్తున్న 'ఓజీ'సినిమా దసరా కానుకగా సెప్టెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో బాలీవుడ్ హీరో ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా కనిపించారు. పవన్ కళ్యాణ్ సరసన ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించింది. ప్రకాష్ రాజ్, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రియా రెడ్డి 'ఓజీ' చిత్రంపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. "నా పాత్రలో భావోద్వేగాలతో పాటు శక్తి కలిసి చాలా పవర్ ఫుల్‌గా ఉంటుంది. ముఖ్యంగా ఈ సినిమాలో నేను మేకప్ వేసుకోకుండా నటించాను. రియలిస్టిక్‌గా కనిపించాలని కోరుకోవడంతో నేను కూడా అంగీకరించాను. పవన్ కళ్యాణ్ గారు షూటింగ్‌లో ఎక్కువగా మాట్లాడరు. రాజకీయ పనులు పక్కనపెట్టి వస్తారు కాబట్టి నేను కూడా ఆయనతో మాట్లాడాలని ఇబ్బంది పెట్టకుండా నా పని నేను చేసుకున్నాను. సెట్‌లో మేము సినిమాకి సంబంధించిన విషయాలు మాత్రమే చర్చించుకున్నాం. పవర్ స్టార్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం మంచి అనుభవం చాలా సంతోషంగా ఉంది. తప్పకుండా 'ఓజీ' చిత్రాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాను" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అందరిలో ఆమె పాత్రపై క్యూరియాసిటీ పెరిగిపోయింది.

# ఆ మాట నేనెప్పుడూ అనలేదు..



మన గళం, సినిమా : మలయాళ యంగ్ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ఇటీవల 'కొత్త లోకా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. సూపర్ హిట్‌గా నిలవడంతో పాటు కళ్యాణి మొట్టమొదటి ఫీమేల్ సూపర్ హీరోగా పేరు దక్కించుకుంది. అలాగే భారీ కలెక్షన్లు రాబడుతూ థియేటర్స్‌లో సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోంది. ఈక్రమంలో.. కళ్యాణి ప్రియదర్శన్ వరుస ఇంటర్వ్యూలో పాల్గొంటూ పలు కామెంట్స్ చేస్తోంది. ఇక ఇటీవల ఆమె "ఎంతో ఆస్తి ఉన్నప్పటికీ జీవితం విలువ తెలియాలన్న ఉద్దేశ్యంతో మా తల్లిదండ్రులు తనను తన తమ్ముడిని చిన్నతనంలో వియత్నాంలోని ఓ అనాథాశ్రమంలో ఉంచారని.. అక్కడ అనాథ పిల్లలతో కలిసి ఉంటూ వాళ్లు తినే ఆహారమే తిన్నామని అనడం గమనార్హం. నేలపైనే పడుకున్నాం. ఆ అనుభవం జీవితం విలువ ఏంటో నేర్పించింది అని చెప్పుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇక ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతున్నాయి. ఈ విషయం కాస్త కళ్యాణి ప్రియదర్శన్ కంట పడటంతో ఈ అమ్మడు స్పందించి ట్విస్ట్ ఇచ్చింది. ఈ విషయంపై క్లారిటీ ఇస్తూ కీలక విజ్ఞప్తి చేసింది. "ఈ మాట నేనెప్పుడూ అనలేదు. దయచేసి ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం ఆపండి. అసలు నేను అన్నానా లేదా? అనే విషయం తెలుసుకోకుండా తప్పుడు వార్తలు సృష్టిస్తున్నారు. ఇవన్నీ ఫేక్ నమ్మకండి. దయచేసి మీడియా వారు వార్తలు రాసేముందు నిజమా కాదా? అని ధృవీకరించుకోండి. ఈ తప్పుడు వార్తల వల్ల నా కుటుంబ సభ్యులు బాధపడుతున్నారు" అని చెప్పుకొచ్చింది.

# మిరాయ్ టీం సంచలన నిర్ణయం

మన గళం, సినిమా : పవన్ కళ్యాణ్ అభిమానులకు శుభవార్త. 'పవర్ స్టార్' నటించిన 'ఓజీ' సినిమా విడుదల నేపథ్యంలో, తేజ సజ్జా నటించిన 'మిరాయ్' సినిమా నిర్మాణ బృందం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న 'మిరాయ్' సినిమాను గురువారం నాడు ప్రదర్శించకుండా, ఆ స్క్రీన్లను పవన్ కళ్యాణ్ 'ఓజీ' సినిమాకు కేటాయించారు. ఇది తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఆరోగ్యకరమైన పోటీకి ఉదాహరణగా నిలుస్తోంది. సెప్టెంబర్ 12న విడుదలైన 'మిరాయ్', ఇప్పటికీ అనేక థియేటర్లలో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఈ సినిమా ఇప్పటికే రూ. 150 కోట్ల మార్క్‌ను దాటే దిశగా సాగుతోంది. పవన్ కళ్యాణ్ 'ఓజీ' విడుదల రోజు అయిన గురువారం నాడు, తమ సినిమాను ప్రదర్శించకుండా అన్ని థియేటర్ల స్క్రీన్లను 'ఓజీ' సినిమాకు కేటాయించాలని 'మిరాయ్' టీం నిర్ణయించుకుంది. శుక్రవారం నుంచి యథావిధిగా 'మిరాయ్' ప్రదర్శనలు కొనసాగుతాయి. పవన్ కళ్యాణ్ మీద గౌరవంతో తీసుకున్న ఈ నిర్ణయంపై 'మిరాయ్' టీంకు సినీ వర్గాల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా, పెద్ద సినిమాలు విడుదలైనప్పుడు చిన్న సినిమాల ప్రదర్శనలు నిలిచిపోవడం సహజం. కానీ, మంచి వసూళ్లు సాధిస్తున్న ఒక సినిమా స్వచ్ఛందంగా మరో సినిమా కోసం వైదొలగడం ఒక అరుదైన, ప్రశంసనీయమైన చర్య. ఇది సినిమా పరిశ్రమలో మంచి వాతావరణాన్ని ప్రోత్సహిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'మిరాయ్' సినిమా విజయవంతంగా నడుస్తున్న ఈ సమయంలో, ప్రేక్షకులను మరింత ఆకట్టుకోవడానికి ఇటీవలే 'వైబ్ ఉంది' అనే పాటను కూడా సినిమాలో జతచేశారు. ఈ కొత్త పాటతో సినిమాకు మరింత బలం చేకూరిందని చెప్పవచ్చు.



## కర్నూలులో సినీ నటి నిధి అగర్వాల్ సందడి





మనగళం, కర్నూలు సిటీ : సినీ నటి నిధి అగర్వాల్ కర్నూలు నగరంలో సందడి చేశారు. వస్త్ర దుకాణాన్ని ప్రారంభించేందుకు బుధవారం కర్నూలుకు వచ్చిన నిధి అగర్వాల్ ను చూసేందుకు యువత తరలివచ్చారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్, ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి సినీ నటి నిధి అగర్వాల్ వస్త్ర దుకాణాన్ని ప్రారంభించారు.

## రేంజ్ డీఐజీకి సన్మానం






మనగళం, కర్నూలు సిటీ : రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ను బుధవారం సుమన్ టీవీ, మనగళం దినపత్రిక సీనియర్ కరెస్పాండెంట్ ఎస్బీ నందకిషోర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ కు జ్ఞాపిక అందజేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కెమెరా మెన్ లు నాగేంద్ర, వికాస్ రాజ్ పాల్గొన్నారు.

## సమిష్టిగా చెలరేగిన బౌలర్లు




మనగళం, ఆస్ట్రేలియా–'ఎ'తో మంగళవారం నుంచి ప్రారంభమైన రెండో అనధికారిక టెస్టులో ఇండియా–ఎ బౌలర్లు సమిష్టిగా చెలరేగారు. ఈ టెస్టులో టాస్ గెలిచిన ఆతిథ్య భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. కెప్టెన్ నమ్మకాన్ని భారత బౌలర్లు నిలబెట్టారు. దీంతో తొలిరోజు ఆట నిలిచే సమయానికి ఆస్ట్రేలియా–ఎ జట్టు 9వికెట్లు నష్టపోయి 350 పరుగులు చేసింది. తొలిరోజు 42 ఓవర్ల ఆట ముగిసే సరికి ఆసీస్ రెండు వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసింది. సామ్ కొన్‌స్టాస్ (49) ఫర్వాలేదనిపించగా.. కాంప్‌బెల్ కెల్లావే (9) నిరాశపరిచాడు. కెప్టెన్ మెక్స్వీనీ అర్ధ శతకం (50), ఓలీవర్ పీక్ 25 పరుగులతో క్రీజులో నిలిచారు. ఓపెనర్ కాంప్‌బెల్ కెల్లావేను తొమ్మిది పరుగులకే పరిమితం చేశాడు. ప్రసిద్ బౌలింగ్‌లో షాట్ ఆడేందుకు ప్రయత్నించిన కెల్లావే సాయి సుదర్శన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. అయితే, మరో ఓపెనర్, తొలి టెస్టులో సెంచరీ బాదిన సామ్ కొన్‌స్టాస్ మాత్రం క్రీజులో పాతుకుపోయే ప్రయత్నం చేశాడు. కెప్టెన్ నాథన్ మెక్స్వీనీతో కలిసి స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో ఇద్దరూ హాఫ్ సెంచరీలకు చేరువైన వేళ.. ఈ జంటను విడదీయడానికి భారత బౌలర్లు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో భోజన విరామ సమయం తర్వాత సిరాజ్ ఈ ప్రయత్నంలో సఫలమయ్యాడు. అర్ధ శతకానికి ఒక పరుగు దూరంలో ఉన్నవేళ కొన్‌స్టాస్‌ను అవుట్ చేశాడు. సిరాజ్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ క్యాచ్‌గా కొన్‌స్టాస్ వెనుదిరిగాడు. మొత్తంగా 91 బంతులు ఎదుర్కొన్న ఈ కుడిచేతి వాటం బ్యాటర్ ఏడు ఫోర్ల సాయంతో 49 పరుగులు చేశాడు. భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జట్టు నుంచి వైదొలగడంతో అతడి స్థానంలో టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ సారథిగా బాధ్యతలు చేపట్టాడు. వెస్టిండీస్‌తో స్వదేశంలో టెస్టు సిరీస్ నేపథ్యంలో టీమిండియా సీనియర్లు కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ కూడా ఆసీస్–'ఎ'తో మ్యాచ్‌లో బరిలోకి దిగారు. ఇండియా–ఎ బౌలర్లు మానవ్ సుతార్‌కు ఐదు, గుర్నూర్ బార్‌కు రెండు, సిరాజ్, ప్రసిధ్ కృష్ణకు ఒక్కో వికెట్ దక్కాయి.

## శ్రీలంకపై పాకిస్తాన్ గెలుపు



మనగళం, అబుదాబి వేదికగా మంగళవారం జరిగిన రెండో సూపర్–4 మ్యాచ్‌లో పాకిస్తాన్ చెలరేగి ఆడింది. శ్రీలంక నిర్దేశించిన 134 పరుగుల లక్ష్యాన్ని పాక్ జట్టు 18ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి ఛేదించింది. మహ్మద్ నవాజ్(38 నాటౌట్), హుసైన్(32 నాటౌట్) పాకిస్తాన్ గెలుపులో కీలకపాత్ర పోషించారు. ఆ జట్టు 80పరుగులకే 5వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న దశలో వీరిద్దరూ మరో వికెట్ పడకుం డా మ్యాచ్‌ను ముగించారు. ఓపెనర్ ఫర్హాన్(24), ఫకర్ జమాన్(17) రాణిం చినా.. ఆయుబ్(2) కెప్టెన్ అఘా సల్మాన్(5) నిరాశపరిచారు. వికెట్ కీపర్ హార్రీస్(13) కూడా త్వరగా పెవీలియన్‌కు చేరడంతో ఆ జట్టు కష్టాల్లో పడింది. ఆ దశలో నవాజ్, హుసైన్ స్ఫూర్తి దాయక ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను ముగించారు. శ్రీలంక బౌలర్లు హసరంగ, తీక్షణకు రెండేసి, ఛమీరకు ఒక వికెట్ దక్కాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకను పాక్ పేసర్ షాహిద్ అఫ్రిది ఆదిలోనే షాకిచ్చాడు. తొలి బంతికే డేంజరస్ ఓపెనర్ కుశాల్ మెండిస్(0)ను వెనక్కి పంపాడు. ఆ కాసేపటికే పథుమ్ నిశాంక(8)ను ఔట్ చేసి లంకను ఒత్తిడిలో పడేశాడు. 18 పరుగులకే రెండు వికెట్లు పడిన జట్టును కుశాల్ పెరీరా(15), చరిత్ అసలంక(20) ఆదుకునే ప్రయత్నం చేశారు. దీంతో లంక స్కోర్ వంద దాటడం గగనమే అనిపించింది. అయితే.. కమిందు మెండిస్(50 44 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లు) ఒంటరి పోరాటంతో ఆపద్భాందవుడి పాత్ర పోషిం చాడు. వనిందు హసరంగ(15), కరుణరత్నే (17)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన మెండిస్ 16వ ఓవర్ తర్వాత గేర్ మార్చాడు. రవుఫ్ వర్లో తొలి బంతినే బౌండరీకి పంపి జట్టు స్కోర్ 100 దాటించాడు. 19వ ఓవర్లో మెండిస్ ఎల్బీగా వెను దిరిగాడు. చివరి ఓవర్లో రన్స్ రావడంతో లంక 8 వికెట్ల నష్టానికి 133 పరుగులు చేయగలిగింది. పాకిస్తాన్ బౌలర్లు షాహిన్ షా అఫ్రిదికి మూడు, రవూఫ్, హుసైన్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. వరుసగా రెండో ఓటమితో శ్రీలంక జట్టు ఫైనల్ రేసు నిష్క్రమించగా.. బంగ్లాపై నెగ్గితే పాక్ జట్టు ఫైనల్‌కు చేరుతుంది.

## టై బ్రేకర్‌లో జైపూర్ గెలుపు



మనగళం, ప్రొ కబడ్డీ సీజన్–12 ఉత్కంఠభరితంగా సాగుతోంది. సవారు మాన్‌సింగ్ స్టేడియంలో మంగళవారం జరిగిన పోటీల్లో తెలుగు టైటాన్స్ ఒక్క పాయింట్ తేడాతో గుజరాత్ జెయింట్స్‌ను చిత్తుచేయగా.. మరో మ్యాచ్ జైపూర్ పింక్‌ప్యాంథర్స్, యు ముంబ జట్ల మధ్య జరిగిన హెూరాహెూరీ పోరులో జైపూర్ జట్టు టై బ్రేకర్‌లో గెలిచింది. నిర్ణీత రెండు అర్ధభాగాల సమయం ముగిసేసరికి ఇరుజట్లు 38–38పాయింట్లతో సమంగా నిలిచాయి. టై బ్రేకర్‌లో జైపూర్ జట్టు 6–4పాయింట్ల తేడాతో యు ముంబను చిత్తుచేసింది. జైపూర్ రైడర్ నితిన్ ధన్‌ఖడ్(14పాయింట్లు)కి తోడు రేజా(4), డిఫెండర్ ఆశీశ్ కుమార్(3) రాణించారు. ఇక యు ముంబ జట్టులో సందీప్ కుమార్(14) రైడ్స్‌లో రాణించినా.. కెప్టెన్ సునీల్ కుమార్(1) నిరాశపరిచాడు. ఇక తెలుగు టైటాన్స్ జట్టు కెప్టెన్ విజయ్ మాలిక్(7), భరత్(9) రైడ్స్‌లో రాణించగా.. ట్యాకిల్స్‌లో శుభమ్ షిండే(4) మెరిసాడు. ఈ గెలుపుతో టైటాన్స్ 10 మ్యాచ్‌లు ముగిసేసరికి 5విజయాలు, 5ఓటములతో సహా 10పాయింట్లతో 4వ స్థానానికి ఎగబాకింది.

## పాక్ ప్లేయర్లది మళ్లీ అదే తీరు.. ఈసారి మహిళా క్రికెట్‌లో!



మనగళం, పాకిస్థాన్ క్రికెటర్లను 'ఆరు' హావభావం వదలట్లేదు. ఆసియా కప్ (ూంఖు జబజూ 2025) సూపర్ –4లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో హారిస్ రవూఫ్ '6–0' అని చూపించడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. భారత యుద్ధ విమానాలను కూల్చేశామంటూ పాక్ పలికిన ప్రగల్భాలకు అనుకూలంగా రవూఫ్ చేసిన చేష్టలు పలు విమర్శలకు దారితీసింది. ఇప్పుడు అతడి బాటలో మరో క్రికెటర్ వచ్చారు. అయితే, ఈసారి పాకిస్థాన్ మహిళా జట్టు బౌలర్ కావడం గమనార్హం. ఆమె మాత్రం 'ఆరు' వికెట్ల ప్రదర్శన చేసినందుకు సంకేతంగా చూపించినా.. సోషల్ మీడియాలో మాత్రం కామెంట్లు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇంతకీ ఆ ఉమెన్ క్రికెటర్ ఎవరు? ఏం సాధించిందో చూద్దాం. పాకిస్థాన్‌కు చెందిన నష్రా సంధు గత సోమవారం దక్షిణాఫ్రికాతో వన్డే మ్యాచ్ ఆడింది. ఆ మ్యాచ్‌లో ఆమె ఆరు వికెట్ల ప్రదర్శన చేసింది. అందుకు సింబాలిక్‌గా '6' అని రెండు చేతులతో చూపించింది. ఆమె ముందు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా ఉంది. వన్డేల్లో వంద వికెట్ల మైలురాయిని చేరుకుంది. రెచ్చగొట్టేలా ఆమె ప్రవర్తించలేదని కొందరు కామెంట్ చేయగా.. ఇలాంటి సమయంలో చూపించాల్సిన అవసరం ఏంటనేది మరికొందరి ప్రశ్న. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌ను పాక్ కోల్పోవడం గమనార్హం. మూడు మ్యాచులు ఆడిన సంధు.. కేవలం ఆరు వికెట్లే తీసింది. అదీనూ సిరీస్‌లో నామమాత్రమైన ఆఖరి మ్యాచ్‌లో పడగొట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 115 పరుగులకే కుప్పకూలింది. అనంతరం లక్ష్య ఛేదనలో పాక్ నాలుగు వికెట్లను కోల్పోయి విజయం సాధించింది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310